CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 45 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప బుధవారం 22 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 45 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA WED 22 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# పెట్టుబడులకు రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది

- శాంతిభద్రతలు ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ
- గూగుల్ రాకకు అదే కారణమన్న సీఎం చంద్రబాబు
- రాజకీయ ముసుగులో పెరిగిపోతున్న నేరాలు, విద్వేషాలు
- పోలీసుల కుటుంబ సంక్షేమం ప్రభుత్వ బాధ్యత
- సోషల్ మీడియా నేరాలు పోలీసులకు పెను సవాలు
- మంగళగిరిలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నాయన్న నమ్మకంతోనే గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబ దులకు రక్షణ ఉంటేనే పారిశ్రామికవేత్తలు వస్తారని, తద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ మైదానంలో మంగళవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు.

**గూగుల్ రాకకు అదే కారణం**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి పూర్తి భద్రత ఉంటుందన్న భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ముఖ్యమంత్రి అన్నారు. "శాంతిభద్రతలు అనే పునాదిపైనే అభివృద్ధి, సంక్షేమం ఆధారపడి ఉంటాయి. సమాజంలో అశాంతి, అలజడి ఉంటే ఏ ఒక్క పరిశ్రమా రాష్ట్రం వైపు చూడదు. అందుకే శాంతిభద్రతల విషయంలో నేను ఎప్పుడూ కఠినంగా ఉంటాను. ఆ నమ్మకంతోనే విశాఖపట్నంలో గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేస్తోంది. ఇది దేశంలోనే అతిపెద్ద పెట్టుబడుల్లో ఒకటి. ఇలాంటివి మరిన్ని రావాలంటే పోలీస్ వ్యవస్థ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి" అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణిచివేయడంలో ఏపీ పోలీసులది ప్రత్యేక గుర్తింపు అని ప్రశంసించారు.

**పోలీసులది ఉద్యోగం కాదు.. నిస్వార్థ సేవ**

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. "1959 అక్టోబర్ 21న లద్దాఖ్‌లో చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి 10 మంది జవాన్లు ప్రాణత్యాగం చేశారు. వారి స్ఫూర్తితోనే ఏటా ఈ రోజును పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నాం. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 192 మంది

వివరాలు 2లో..

## భీమవరం డీఎస్పీపై పవన్ కల్యాణ్ సీరియస్..?

### నివేదిక ఇవ్వాలని ఎస్పీకి ఆదేశం



- భీమవరం డీఎస్పీ జయసూర్యపై పవన్‌కు ఫిర్యాదులు
- పేకాట శిబిరాలు, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలు
- పశ్చిమ గోదావరి ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన పవన్ కల్యాణ్

పెన్ పవర్ డెస్క్:పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారశైలిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. డీఎస్పీపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి, సమగ్ర నివేదిక సమర్పించాలని

వివరాలు 2లో..

## ఏపీకి గూగుల్ రాకపై తమిళనాట రాజకీయ రగడ...



### ఒక్క మాటతో తేల్చేసిన నారా లోకేశ్

- విశాఖలో గూగుల్ ఏఐ డేటా హబ్
- తమిళనాడు డీఎంకేపై అన్నాడీఎంకే విమర్శలు
- డీఎంకే ప్రభుత్వ వైఫల్యం వల్లే పెట్టుబడి ఏపీకి వెళ్లిందన్న అన్నాడీఎంకే
- గూగుల్ సీఈవో తమిళ వ్యక్తి అయినా పెట్టుబడి తేలేకపోయారని విమర్శ
- ఈ రాజకీయ వివాదంపై స్పందించిన ఏపీ మంత్రి నారా లోకేశ్‌ఓ

పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వ్యవహారం పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో రాజకీయ దుమారం రేపుతోంది. ఈ పరిణామంపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా ఆసక్తికరంగా స్పందించారు. తమిళనాడులోని అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే మధ్య జరుగుతున్న మాటల యుద్ధానికి సంబంధించిన వీడియో క్లిప్పింగ్‌ను ఆయన పంచుకున్నారు.విశాఖకు గూగుల్ రూపంలో

వివరాలు 2లో..

## 6 వేల పోలీసు ఉద్యోగాలకు త్వరలో పోస్టింగ్‌లు



- పోలీసు నియామకాలపై మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు
- 6 వేల ఉద్యోగాలకు త్వరలోనే పోస్టింగ్స్ ఇస్తామని వెల్లడి
- గత ఐదేళ్లలో ఒక్క రిక్రూట్‌మెంట్ కూడా జరగలేదని విమర్శ
- రాష్ట్రంలో పోలీస్ స్టేషన్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతామన్న మంత్రి
- సమస్యలున్నా ఉద్యోగులందరికీ డీఏ ఇచ్చామని వ్యాఖ్య

వివరాలు 2లో..

## నేటి నుంచి యూఏఈలో సీఎం చంద్రబాబు పెట్టుబడుల వేట...

- నేటి నుంచి మూడు రోజుల పాటు సీఎం చంద్రబాబు యూఏఈ పర్యటన
- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం
- విశాఖ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- పలు అంతర్జాతీయ సంస్థల అధినేతలతో చంద్రబాబు భేటీ
- సీఐఐ రోడ్ షో, ప్రవాసాంధ్రుల సమావేశంలో పాల్గొననున్న సీఎం
- సీఎంతో పాటు మంత్రులు, ఉన్నతాధికారుల బృందం పర్యటన

వివరాలు 2లో..



## ప్రొద్దుటూరును క్యాసినో అడ్డాగా మార్చారు రాచమల్లు సంచలన ఆరోపణలు

- ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోయాయన్న రాచమల్లు
- క్యాసినో, మట్కా, బెట్టింగ్ విచ్చలవిడిగా సాగుతున్నాయని ఆరోపణ
- టీడీపీ నేతలే ఈ దందాలు నడుపుతున్నారన్న రాచమల్లు

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణం అసాంఘిక కార్యకలాపాలకు కేం ద్రంగా మారిందని, అధికార టీడీపీ నాయ కులే ఈ వ్యవహారాలను నడిపిస్తున్నారని వైసీపీ



## రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్'..

### దీపావళి లేఖలో ప్రధాని మోదీ

- దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ లేఖ
- రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామన్న ప్రధాని
- జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు వేల కోట్ల ఆదా అని వెల్లడి
- స్వదేశీ వస్తువులనే వాడాలంటూ ప్రజలకు పిలుపు
- త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందన్న మోదీ

వివరాలు 2లో..



## పోలీసుల వల్లే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు



- పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న అనిత
- పోలీసు శాఖలో 6,100 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టామని వెల్లడి
- మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:పోలీసు శాఖను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 6,100 పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టామని ఆమె స్పష్టం చేశారు. ఈరోజు మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్‌లో నిర్వహించిన 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం' కార్యక్రమంలో ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారంటే అందుకు పోలీసుల త్యాగాలే కారణమని కొనియాడారు.

వివరాలు 2లో..

## తాడిపత్రి ఏఎస్పీపై జేసీ ఫైర్.. యూపీకి తిప్పి పంపిస్తానంటూ తీవ్ర వ్యాఖ్యలు

- తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్‌పై టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు
- ఏఎస్పీకి చదువు తప్ప బుద్ధి, జ్ఞానం లేవని వివాదాస్పద వ్యాఖ్య
- ఘర్షణలు జరిగితే ఏఎస్పీ భయపడి పారిపోతారని ఎద్దేవా

పెన్ పవర్ డెస్క్:స్థానిక ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏఎస్పీకి చదువు మాత్రమే ఉందని, బుద్ధి, జ్ఞానం ఏమాత్రం లేవని సంచలన వ్యాఖ్యలు చేశారు. పదివేల మందితో సంతకాలు సేకరించి ఆయన్ను తిరిగి ఉత్తరప్రదేశ్‌కు పంపించేస్తామని హెచ్చరించారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి నివాళులర్పించిన అనంతరం జేసీ ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్ కుమార్ తీరుపై

వివరాలు 2లో..



## ఆస్ట్రేలియా పర్యటనలో నారా లోకేశ్ చొరవ...

### ఏపీ ఆక్వా రైతులకు భారీ ఊరట



- భారత రొయ్యల దిగుమతికి ఆమోదం తెలిపిన ఆస్ట్రేలియా
- ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేశ్ వెల్లడి
- వైట్ స్పాట్ వైరస్ కారణంగా ఉన్న అడ్డంకులు ఇక దూరం
- అమెరికా సుంకాలతో నష్టపోయిన ఆక్వా రంగానికి గొప్ప ఊరట
- కొత్త మార్కెట్ల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సఫలం
- సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియాతో భాగస్వామ్యంపై లోకేశ్ చర్చలు ఫలప్రదం

పెన్ పవర్ డెస్క్:అమెరికా విధించిన భారీ సుంకాలతో తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులకు భారీ ఊరట లభించింది. భారత రొయ్యల దిగుమతికి ఆస్ట్రేలియా ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ కీలక నిర్ణయం తీసుకుంది. చాలాకాలంగా

వివరాలు 2లో..

# 6 వేల పోలీసు ఉద్యోగాలకు త్వరలో పోస్టింగ్‌లు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భర్తీ చేసిన 6 వేల పోలీసు ఉద్యోగాలకు త్వర లోనే పోస్టింగులు ఇవ్వనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. పోలీ సు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో పోలీసు నియామకాల ఆవశ్యకత ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు.గత ఐదేళ్ల పాలనలో పోలీసు శాఖలో నియామకాలు చేపట్టలేదని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేసిందని, వీరికి త్వరలోనే నియామక పత్రాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అనేక పోలీస్ స్టేషన్లు, క్వార్టర్ల పరిస్థితి బాగోలేదని మంత్రి అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. వాటి అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని స్పష్టం చేశారు. పోలీసులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని భరోసా ఇచ్చారు. అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ డీఏ మంజూరు చేశామని గుర్తుచేశారు. అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడుతూ, వారి సేవలను స్మరించుకున్నారు.

## ఎడిటర్ వ్యూ

## రెండు లక్షల మందికి ఉద్యోగాలు

విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కూడా జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం ఒక గిగావాట్ డేటా సెంటర్‌ను విశాఖలో గూగుల్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ఐదేళ్లలో లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టనుంది. అయితే గూగుల్ కోసం ఏపీ ప్రభుత్వం ఇప్పటికే మూడు ప్రాంతాలను ఎంపిక చేసింది. ముడసర్లోవ, తర్లువాడ, రాంభిల్లి మండలంలోని భూములను గూగుల్ కోసం కేటాయించనున్నారు. ఈ నేపథ్యంలో గూగుల్ ప్రతినిధులు ఆ ఆయా ప్రాంతాలలో పర్యటిస్తున్నారు.విశాఖపట్నంలో గూగుల్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఐదేళ్లలో సుమారుగా లక్షా 33 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ఢిల్లీలో ఇటీవల ఏపీ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మేరకు గూగుల్ సంస్థ విశాఖలో వేయి మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం విశాఖలో స్థల పరిశీలన జరుగుతోంది. గూగుల్ సంస్థ ప్రతినిధులు విశాఖలో పర్యటిస్తున్నారు. అనువైన ప్రాంతం కోసం అన్వేషిస్తున్నారు. గూగుల్ సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం తర్లువాడ, ముడసర్లోవ ప్రాంతాలతో పాటుగా అనకాపల్లిలో జిల్లాలోని రాంబిల్లి మండలంలోని భూములను కూడా కేటాయించనుంది. ఈ నేపథ్యంలో గూగుల్ సంస్థ కన్సల్టెంట్లు.. ఏపీ ప్రభుత్వం కేటాయించిన భూములను పరిశీలించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఇతర రెవెన్యూ అధికారులతో చర్చించారు. గూగుల్‌కు కేటాయించిన భూములలో సర్వే చేపట్టి అనంతరం హద్దులను నిర్దేశించనున్నారు.గూగుల్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూములలో తొలుత తర్లువాడ వద్ద పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ముడసర్లోవ వద్ద గూగుల్ సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం కేటాయించే భూములు.. సింహాచలం ఆలయానికి చెందినవి. దీంతో దేవస్థానంతో చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే రాంబిల్లిలోని భూములు నౌకాదళం కేంద్రానికి సమీపంలో ఉన్నాయి. దీంతో నౌకాదళం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకున్న మీదట.. తర్లువాడ వద్ద భూములు సిద్ధంగా ఉండటంతో అక్కడే తొలుత పనులు ప్రారంభించే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ పోలీస్ భద్రతను కూడా పెంచారు. త్వరలోనే సర్వే చేపట్టనున్నారు. ఆ తర్వాత ఫెన్సింగ్ నాటే అవకాశాలు ఉన్నాయిమరోవైపు విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న గూగుల్ సంస్థ.. ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. గూగుల్ పెట్టుబడుల ద్వారా విశాఖపట్నం ఏఐ హబ్‌గా మారుతుందని ప్రభుత్వం చెప్తోంది. మరోవైపు అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ కూడా ఇదే కావటం విశేషం. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా ఏపీ రాష్ట్ర స్థూల ఉత్పత్తికి 2028-32 మధ్య కాలంలో ఏటా రూ.10,518 కోట్లు సమకూరుతుందని అంచనా.అలాగే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వలన ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,88,220 ఉద్యోగాలు వస్తాయని చెప్తున్నారు. మరోవైపు డేటా సెంటర్ వలన ఎక్కువగా ఉద్యోగాలు రావని వైసీపీతో పాటు మరికొందరి వాదన. కేవలం డేటా స్టోరేజీ కోసం మాత్రమే ఉపయోగిస్తారని.. దీనితో లక్షల సంఖ్యలో ఉద్యోగాలు రావటం కష్టమంటున్నారు. అయితే గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ పెట్టుబడులతో మరిన్ని కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశం ఉంటుందని.. ప్రభుత్వం చెప్తోంది.

## పోలీసుల వల్లే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు

- మొదటి పేజి తరువాయి

విధి నిర్వహణలో వారికి అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతలు అత్యంత కీలకమని, నేరాల నియంత్రణలో ఏపీ పోలీసులు దేశంలోనే ముందున్నారని ప్రశంసించారు. ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అనిత ఉద్ఘాటించారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేకంగా 'ఈగల్ టీం'ను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించామని చెప్పారు. నిఘాను మరింత పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె వివరించారు.

## భీమవరం డీఎస్పీపై పవన్ కల్యాణ్ సీరియస్..?

### నివేదిక ఇవ్వాలని ఎస్పీకి ఆదేశం

- మొదటి పేజి తరువాయి

జిల్లా ఎస్పీని ఆయన ఆదేశించారు.

భీమవరం డీఎస్పీ పరిధిలో పేకాట శిబిరాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, ఆయన నేరుగా సివిల్ వివాదాల్లో తలదూరుస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి పలు ఫిర్యాదులు అందాయి. కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తూ, క్షేత్రస్థాయిలో కూటమి నేతల పేర్లను వాడుకుంటున్నారన్న ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి. ఈ ఫిర్యాదుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న పవన్ కల్యాణ్ నేరుగా పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు.తన దృష్టికి వచ్చిన అంశాలను ప్రస్తావిస్తూ, డీఎస్పీ జయసూర్య పనితీరుపై నివేదిక పంపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ స్థాయి అధికారి అసాంఘిక కార్యకలాపాలకు అండగా నిలవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు సివిల్ వివాదాల జోలికి వెళ్లకుండా చూడాలని, ఇలాంటి చర్యలను కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ప్రజలందరినీ సమానంగా చూస్తూ శాంతిభద్రతలను కాపాడాలని దిశానిర్దేశం చేశారు.అంతేకాకుండా, భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణల విషయాన్ని రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, డీజీపీ దృష్టికి కూడా తీసుకెళ్లాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు.

## తాడిపత్రి ఏఎస్పీపై జేసీ ఫైర్.. యూపీకి తిప్పి పంపిస్తానంటూ తీవ్ర వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఆయన ఎప్పుడూ పోలీస్ డ్రెస్సులో కనిపించలేదు. ఆయనకు చదువు తప్ప బుద్ధి, జ్ఞానం, తెలివి లేవు. ఈ ఉద్యోగానికి ఆయన అనర్హుడు" అని జేసీ విమర్శించారు. తాను కార్యాలయం ముందు నిరసన తెలిపితే, ఏఎస్పీ బయటకు రాకుండా ఇంట్లోనే దాక్కున్నారని ఎద్దేవా చేశారు. తాడిపత్రిలో ఎక్కడైనా రాళ్ల దాడి జరిగితే ఈ ఏఎస్పీ భయపడి పారిపోతారని ఆరోపించారు.ఏఎస్పీ రోహిత్ కుమార్ తాడిపత్రికి వచ్చిన తర్వాత కూడా నేరాల సంఖ్య ఏమాత్రం తగ్గలేదని, టీడీపీ అధికారంలోకి వచ్చాకే క్రైమ్ రేట్ తగ్గిందని జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎక్కడో ఉత్తరప్రదేశ్‌లో ఉన్న వ్యక్తిని ఇక్కడికి తీసుకొచ్చారంటూ ఆయన వ్యవహారశైలిపై అసహనం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ వాళ్లకు బుద్ధి, జ్ఞానం ఉండవంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. కిందిస్థాయి సిబ్బంది అయిన కానిస్టేబుళ్లు, ఎస్సైలు, సీఐలను చూసి ఏఎస్పీ చాలా విషయాలు నేర్చుకోవాలని జేసీ హితవు పలికారు. గత ఐదేళ్ల పాలనలో కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌ల వల్ల పోలీస్ వ్యవస్థ మొత్తం భ్రష్టు పట్టిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్'..

దీపావళి పర్వదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక లేఖ విడుదల చేశారు. శ్రీరాముడు ధర్మాన్ని నిలబెట్టడం నేర్పినట్టే, అన్యాయంపై పోరాడే స్ఫూర్తిని కూడా ఇస్తారని ఆయన పేర్కొన్నారు. కొద్ది నెలల క్రితం జరిగిన 'ఆపరేషన్ సిందూర్' ఇందుకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని మోదీ వ్యాఖ్యానించారు.ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తన గౌరవాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా జరిగిన అన్యాయానికి ప్రతీకారం కూడా తీర్చుకుందని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం ప్రారంభమయ్యాక ఇది రెండో దీపావళి అని ప్రధాని గుర్తుచేశారు.ఈ దీపావళి చాలా ప్రత్యేకమైనదని ప్రధాని అభివర్ణించారు. దేశంలోని మారుమూల జిల్లాలతో సహా అనేక ప్రాంతాల్లో తొలిసారిగా దీపాలు వెలుగుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు నక్సలిజం, మావోయిస్టు ఉగ్రవాదంతో అట్టుడికిన ఈ ప్రాంతాలు ఇప్పుడు పూర్తిగా ప్రశాంతంగా మారాయని అన్నారు. హింసా మార్గాన్ని వీడిన ఎందరో మన రాజ్యాంగంపై విశ్వాసంతో అభివృద్ధి స్రవంతిలో కలుస్తున్నారని, ఇది దేశానికి గొప్ప విజయమని మోదీ పేర్కొన్నారు.ఇటీవల ప్రభుత్వం తీసుకున్న ఆర్థిక సంస్కరణలను కూడా మోదీ ప్రస్తావించారు. నవరాత్రుల తొలి రోజు నుంచే తగ్గిన జీఎస్టీ రేట్లు అమల్లోకి వచ్చాయని, 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' ద్వారా ప్రజలు వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. పలు సంక్షోభాలతో ప్రపంచం అస్థిరంగా ఉన్నప్పటికీ, భారత్ స్థిరత్వానికి చిహ్నంగా నిలిచిందన్నారు. సమీప భవిష్యత్తులోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో పౌరులుగా మన బాధ్యతలను నిర్వర్తించాలని మోదీ పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తులను స్వీకరించి, 'ఇది స్వదేశీ!' అని గర్వంగా చెప్పుకోవాలని సూచించారు. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని పెంపొందించాలని,

అన్ని భాషలను గౌరవించాలని, పరిశుభ్రత పాటించాలని కోరారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించుకుని, యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని హితవు పలికారు.ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినప్పుడు దాని కాంతి తగ్గదని, ఇంకా పెరుగుతుందని దీపావళి మనకు నేర్పుతుందని మోదీ అన్నారు. అదే స్ఫూర్తితో సమాజంలో సామరస్యం, సహకారం, సానుకూలత అనే దీపాలను వెలిగిద్దామని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి నుంచి యూఏఈలో సీఎం చంద్రబాబు పెట్టుబడుల వేట...

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు మరో విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించడమే అజెండాగా ఆయన బుధవారం నుంచి మూడు రోజుల పాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా చంద్రబాబుతో పాటు మంత్రులు, కీలక శాఖల ఉన్నతాధికారులతో కూడిన ఉన్నతస్థాయి బృందం కూడా పాల్గొంటుంది.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న విశాఖపట్నం భాగస్వామ్య సదస్సు (పార్టనర్‌షిప్ సమ్మిట్) వచ్చే నెల 14, 15 తేదీల్లో జరగనుంది. ఈ సదస్సుకు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించడం కూడా ఈ పర్యటనలో కీలక ఉద్దేశం. బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి చంద్రబాబు బృందం దుబాయ్‌కు బయల్దేరి వెళుతుంది. ఈ మూడు రోజుల్లో సీఎం పలువురు పారిశ్రామికవేత్తలు, యూఏఈ ప్రభుత్వ ప్రతినిధులతో ముఖాముఖి సమావేశాల్లో పాల్గొంటారు. ఇప్పటికే ప్రభుత్వం సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో రోడ్ షోలు నిర్వహించి పారిశ్రామికవేత్తలను ఆకట్టుకునే ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే.

పర్యటనలో భాగంగా తొలిరోజైన అక్టోబర్ 22న చంద్రబాబు ఐదు ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్‌వరల్డ్ గ్రూప్, లూలూ గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ వంటి దిగ్గజ సంస్థల యాజమాన్యాలతో ఆయన చర్చలు జరుపుతారు. ముఖ్యంగా ఇండస్ట్రియల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్, పోర్టులు, షిప్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చిస్తారు. దీనితో పాటు దుబాయ్‌లో సీఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) నిర్వహించే రోడ్ షోలో కూడా సీఎం పాల్గొంటారు.పర్యటన చివరి రోజున ఏపీఎన్ఆర్‌టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా (ప్రవాసాంధ్రులు) సమావేశంలో చంద్రబాబు పాల్గొని ప్రసంగిస్తారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి, సీఎం కార్యదర్శి కార్తికేయ మిశ్రా, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఏపీ ఈడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి తదితరులు పాల్గొంటున్నారు.

## పెట్టుబడులకు రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది

- మొదటి పేజి తరువాయి

పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న పోలీసులు చేసేది కేవలం ఉద్యోగం కాదు, అదొక నిస్వార్థ సేవ. వారి త్యాగాలను స్మరించుకుంటూ స్ఫూర్తి పొందాలి" అని అన్నారు.రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు సమాజంలో నేరాల స్వరూపం మారుతోందని, ముఖ్యంగా రాజకీయ ముసుగులో కొత్త తరహా నేరగాళ్లు పుట్టుకొస్తున్నారని చంద్రబాబు హెచ్చరించారు. "సమాజంలో అశాంతి సృష్టించి లబ్ధి పొందడమే లక్ష్యంగా కొందరు పనిచేస్తున్నారు. వీళ్లు సాధారణ నేరగాళ్ల కంటే ప్రమాదకరం. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం, జీడీ నెల్లూరులో అంబేద్కర్ విగ్రహ దహనం వంటి ఘటనల్లో వాస్తవాలను దాచిపెట్టి, మత ఘర్షణలు సృష్టించేందుకు ప్రయత్నించారు. సీసీ కెమెరాల వల్ల నిజాలు బయటపడ్డాయి. కల్తీ మద్యం విషయంలోనూ ఇలాగే దుష్ప్రచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు," అని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా సాగే వ్యక్తిత్వ హననం, అసత్య ప్రచారాలు పోలీసులకు పెను సవాలుగా మారాయని పేర్కొన్నారు.

### టెక్నాలజీతో నేరాల కట్టడి

మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు శాఖను సాంకేతికంగా బలోపేతం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. "నేరగాళ్లు అప్‌డేట్ అవుతుంటే, వారిని పట్టుకోవడానికి పోలీసులు మరింత అప్‌డేట్‌గా ఉండాలి. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 50 మీటర్లకు ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నాం. ఇది పోలీసులకు మూడో కన్నులా పనిచేస్తుంది. డ్రోన్లు, ఫోన్ సిగ్నల్స్, గూగుల్ టేకవుట్ వంటి టెక్నాలజీని వినియోగించి నేరాలను ఛేదిస్తున్నారు. అడవుల్లో గంజాయి తోటలను, ఎర్రచందనం స్మగ్లర్లను గుర్తించడానికి డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో ఏపీ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది" అని అభినందించారు.

### పోలీసు కుటుంబాలకు ప్రభుత్వ అండ

పోలీసుల సంక్షేమానికి, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "పోలీసుల గౌరవం పెంచడంతో పాటు వారి కుటుంబ సంక్షేమ

బాధ్యత మాది. పోలీసుల వైద్య సేవల కోసం 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు చేయాలని నిర్ణయించాం. పోలీసులకు ఒక సరెండర్ లీవ్‌ను రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిచేశాం. శాఖాపరమైన పదోన్నతులు కూడా సకాలంలో అందిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ప్రొద్దుటూరును క్యాసినో అడ్డాగా మార్చారు

## రాచమల్లు సంచలన ఆరోపణలు

- మొదటి పేజి తరువాయి

అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పట్టణంలో క్యాసినో, మట్కా, క్రికెట్ బెట్టింగ్ వంటి జూద క్రీడలు విచ్చలవిడిగా సాగుతున్నాయని ఆయన విమర్శించారు.ఈ అక్రమ కార్యకలాపాలను టీడీపీకి చెందిన కీలక నాయకులే స్వయంగా నిర్వహిస్తున్నారని రాచమల్లు ఆరోపించారు. గోవాలో క్యాసినోలు నడిపే వారే ఇక్కడ కూడా ఈ దందాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 23, 24, 25 తేదీలలో జూదం కోసం కడప నుంచి హైదరాబాద్ మీదుగా గోవాకు వెళ్లేందుకు ఇండిగో విమానంలో నిర్వాహకులు టికెట్లు కూడా బుక్ చేసుకున్నారని ఆయన సంచలన విషయాలు వెల్లడించారు. పట్టణంలో గంజాయి అమ్మకాలు పెరిగిపోయి యువత భవిష్యత్తు నాశనమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అక్రమాలతో పాటు, ప్రొద్దుటూరు కేంద్రంగా కొందరు టీడీపీ కౌన్సిలర్లు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని, నకిలీ మద్యం కూడా విరివిగా విక్రయిస్తున్నారని రాచమల్లు ఆరోపించారు. "పేద ప్రజల రక్తాన్ని టీడీపీ నేతలు పీల్చేస్తున్నారు. ఈ అక్రమాలన్నీ పోలీసులకు తెలిసినా ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం వహిస్తున్నారు" అని ఆయన అన్నారు.యువత భవిష్యత్తును నాశనం చేసే ఈ కార్యకలాపాలను తక్షణమే ఆపాలని టీడీపీ నాయకులను డిమాండ్ చేశారు. జిల్లాకు కొత్తగా వచ్చిన ఎస్పీ అయినా ఈ అక్రమాలపై దృష్టి సారించి, వాటిని అరికడతారని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ప్రొద్దుటూరులో శాంతిభద్రతలను కాపాడాలని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కోరారు.

## ఏపీకి గూగుల్ రాకపై తమిళనాట రాజకీయ రగడ...

- మొదటి పేజి తరువాయి

భారీ పెట్టుబడి రావడంపై తమిళనాడులో తీవ్ర చర్చ జరుగుతోంది. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తమిళనాడులోని మధురైలో జన్మించారని, అలాంటి తమిళ మూలాలున్న వ్యక్తి నేతృత్వంలోని సంస్థ నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వం విఫలమైందని అన్నాడీఎంకే తీవ్రంగా ఆరోపిస్తోంది. ఈ అంశాన్ని అస్త్రంగా చేసుకుని డీఎంకే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఇరు పార్టీల మధ్య జరుగుతున్న ఈ రాజకీయ వాగ్వాదానికి సంబంధించిన వీడియోను నారా లోకేశ్ తన పోస్టులో పంచుకున్నారు.

ఈ సందర్భంగా లోకేశ్ తనదైన శైలిలో స్పందించారు. సుందర్ పిచాయ్ ఆంధ్రప్రదేశ్‌ను కాదు, పెట్టుబడుల కేంద్రంగా భారత్‌ను ఎంచుకున్నారని ఒక్క మాటలో తేల్చేశారు. "%ఎజు జనూరూజు దీనూ=రూ%" (ఆయన భారత్‌ను ఎంచుకున్నారు) అంటూ తన పోస్టుకు వ్యాఖ్యను జోడించారు. ఈ ట్వీట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఎందుకు మీకీ కొట్లాట... ఆయన డేటా సెంటర్ పెడుతోంది భారత్ లోనేగా అని అర్థం వచ్చేలా... లోకేశ్ పేర్కొన్నారు. ఈ పెట్టుబడిని కేవలం ఒక రాష్ట్రానికి పరిమితం చేయకుండా, దేశ విజయంగా చూడాలన్న సందేశాన్ని లోకేశ్ తన పోస్ట్ ద్వారా తెలియజేశారు.ఇటీవల ఢిల్లీలో జరిగిన ఒప్పందం ప్రకారం, గూగుల్ సంస్థ విశాఖపట్నంలో తన డేటా సెంటర్, ఏఐ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. రాబోయే ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 1.33 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా విశాఖ నగరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌గా మారుతుందని ఏపీ ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

## ఆస్ట్రేలియా పర్యటనలో నారా లోకేశ్ చొరవ...

- మొదటి పేజి తరువాయి

వైట్ స్పాట్ వైరస్ కారణంగా మన రొయ్యలపై ఉన్న అడ్డంకులు ఈ నిర్ణయంతో తొలగిపోయాయి. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ శుభవార్తను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.ఈ పరిణామంపై లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "భారత రొయ్యల దిగుమతికి తొలిసారిగా ఆమోదం లభించింది. ఇందుకు విశేషంగా కృషి చేసిన భారత, ఆస్ట్రేలియా ప్రభుత్వాలకు మా ప్రగాఢ కృతజ్ఞతలు" అని ఆయన తెలిపారు. కేవలం ఒకే మార్కెట్‌పై ఆధారపడకుండా, నూతన మార్కెట్లను అన్వేషించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.తన పర్యటనలో భాగంగా, సముద్ర ఉత్పత్తుల వాణిజ్యంపై ఆస్ట్రేలియాతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు లోకేశ్ చర్చలు జరుపుతున్నారు. సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా (%ూ×ూ%) సీఈఓ వెరోనికా పాపకోస్టా, ఎంగేజ్‌మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్హెర్‌లతో ఆయన సమావేశమయ్యారు. సుస్థిర ఆక్వాకల్చర్, వాణిజ్య అవకాశాలపై వారితో చర్చించారు. "భారత సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో 60 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి ఈ ఎగుమతుల విలువ 7.4 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 66,000 కోట్లు)" అని లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.'గ్రేట్ ఆస్ట్రేలియన్ సీఫుడ్' పేరుతో సొంత బ్రాండ్‌ను సృష్టించి, తమ ఉత్పత్తులను ప్రీమియం మార్కెట్‌కు తీసుకెళ్లిన ఆస్ట్రేలియా విధానం తనను ఆకట్టుకుందని లోకేశ్ అన్నారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని, ఏపీ సీఫుడ్ పరిశ్రమకు అవసరమైన మద్దతు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.కాగా, అమెరికా సుంకాల వల్ల ఏపీలోని ఆక్వా రంగం సుమారు రూ. 25,000 కోట్ల నష్టాలను చవిచూసిందని, 50 శాతం ఎగుమతి ఆర్డర్లు రద్దయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు గత నెలలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వా రైతులను ఆదుకోవాలని కోరుతూ ఆయన కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, రాజీవ్ రంజన్ సింగ్‌లకు లేఖలు రాశారు. అమెరికాపై ఆధారపడకుండా యూరోపియన్ యూనియన్, దక్షిణ కొరియా, సౌదీ అరేబియా వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా తీసుకున్న తాజా నిర్ణయం ఆక్వా రంగానికి కొత్త ఆశలు రేకెత్తిస్తోంది.

## చెయ్యేరు నదిలోకి వెళ్ళద్దు : తహసీల్దార్ యస్. పీర్ మున్ని




**రాజంపేట పెన్ పవర్ అక్టోబర్ 21 :** అన్నమయ్య జిల్లా, రాజంపేట మండల తహసీల్దార్ యస్. పీర్ ముని నేడు మంగళవారం పత్రిక ప్రకటన లో తెలుపుతు.... గత వారం నుండి పడుతున్న భారీ వర్షలకు శేషాచాల అడవులలో నుండి వచ్చిన వర్షం నీరు పించా డ్యామ్ రావడం వలన డ్యామ్ నిండడంతో పించా డ్యామ్ గేట్లు ఎత్తివేస్తు వస్తున్నారు. పించా డ్యామ్ లో వదిలిన నీళ్లు నేరుగా బాలరాజుపల్లి మరియు నందలూరు నుండి సోమశిల డ్యామ్ లొకి చెరతాయు. ప్రజలకు ముఖ్య గమనిక.... పించా డ్యామ్ నుండి సోమశిల డ్యామ్ వరకు చెయ్యేరు నది ఒడ్డున ఉన్న గ్రామాలలో ఉండే ప్రజలు, రైతులు మి పశువులు మేకలు, ఆవులు, బర్రెలు ని చెయ్యేరు నది లొకి తొలవద్దని మరియు యువత సరదా కోసం ఈత కొట్టేదానికి వెళ్ళద్దని, నదిలో ఇసుక కోసం గుంతలు తీసిన్నారని, దయచేసి ఈత కోసం వెళ్ళి మి ప్రాణాలను పొగట్టుకొని మి తల్లి తండ్రి లకు కడుపు కోత పెట్టొద్దని విజ్ఞప్తి చేసేరు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం

### – పోలీసు సేవలు సమాజానికి ఆదర్శం – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల,పెన్ పవర్ అక్టోబర్ 21 :** పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల రక్షణ కోసం త్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిపేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం (బొమ్మలసత్రం)లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మన్నరాజు తదితరులు హాజరయ్యారు. ముందుగా పెరేడ్ కమాండర్ జి. బాబు గారి వద్ద నుండి జిల్లా కలెక్టర్, ఎస్పీ గార్లు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం AR DSP శ్రీనివాసరావు గారు విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల వివరాలను అందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అత్యంత కష్టతరమైనదని, పగలు–రాత్రి, ఎండ–వాన తేడా లేకుండా విధులు నిర్వర్తించడం పోలీసుల నిత్యజీవితంలో భాగమని అన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పించడమే కాకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ బాధ్యతలను సమన్వయపరచడం ఎంతో సవాలుగా ఉంటుందని పేర్కొన్నారు. టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో సైబర్ నేరాలను అరికట్టడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేసి, పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ఓర్పుతో విని, పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం నాలుగు నెలలు పూర్తయిన నేపథ్యంలో పోలీసు శాఖ అందించిన సహకారం విశేషమని, వారి కృషి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కీలకమైందని కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎంతో కష్టసాధ్యమైనదని, ఎండ, వాన, చలి, పగలు–రాత్రి తేడా లేకుండా ప్రజల భద్రత కోసం పోలీసు సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇటీవల విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన హైదరాబాద్‌కు చెందిన కానిస్టేబుల్‌ను స్మరించుకుంటూ, పోలీసుల సేవలు సమాజ రక్షణలో అపారమైనవని పేర్కొన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్‌స్ప్రింగ్ ప్రాంతంలో చైనా దాడిని ఎదుర్కొంటూ వీరమరణం పొందిన 10 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు పోలీసు అమరవీరుల దినోత్సవానికి ప్రేరణగా నిలిచారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం తర్వాత దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ, ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అమరవీరుల కుటుంబాలను ఆదర్శంగా తీసుకుని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎస్పీ స్పష్టం చేశారు. మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మన్నరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసు సోదరులను స్మరించుకోవడం, వారి కుటుంబ సభ్యులను సన్మానించడం అత్యంత గర్వించదగ్గ విషయమన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు ఎలా ప్రజల రక్షణ కోసం పోరాడతారో, సమాజంలో చట్ట–వ్యవస్థ పరిరక్షణలో పోలీసుల పాత్ర కూడా అంతే గొప్పదని పేర్కొన్నారు. సోషల్ మీడియా ప్రభావం పెరిగిన నేపథ్యంలో పోలీసు విధులలో ఒత్తిడి ఎక్కువవుతున్నా, పోలీసులు సమాజ శాంతి–భద్రతల పరిరక్షణలో అచంచలంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు.







### పోలీసు సిబ్బంది సేవలను స్మరించడం

# ప్రతి పౌరుడి బాధ్యత

- మరణించిన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- జిల్లాలో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం
- పోలీసుల నిరంతర సేవలకు కృతజ్ఞతలు – జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్





తిరుపతి, పెన్ పవర్ అక్టోబర్ 21 : 'ప్రజల భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టి, అత్యవసర పరిస్థితులు రాకుండా సమాజాన్ని కాపాడుతున్న పోలీసు సిబ్బంది సేవలను స్మరించడం ప్రతి పౌరుడి బాధ్యతని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు." మంగళవారం ఉదయం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్.పి సుబ్బారాయుడు తో కలిసి హాజరై, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితులు లేకుండా సమాజాన్ని కాపాడుతూ, ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీసు సిబ్బందిని స్మరించుకోవడం మన అందరి బాధ్యతని, పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు సమాజాన్ని కాపాడటంలో ముందుంటూ, తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్నారని, ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గత ఏడాదిలో 191 మంది పోలీసు సిబ్బంది దేశ సేవలో ప్రాణత్యాగం చేశారని, అందులో మన రాష్ట్రానికి చెందిన ఐదుగురు పోలీసు సిబ్బంది ఉన్నారని తెలిపారు. పోలీసు సిబ్బంది కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, "వాళ్ళ త్యాగాలకు మనమంతా జోహార్లు చెప్పాలని అని అన్నారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, జార?ండ్ రాష్ట్రాల్లో నక్సలిజం కారణంగా పలువురు పోలీసులు ప్రాణాలు కోల్పోతున్నారని, నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పబద్ధంగా కృషి చేస్తోందని, 2026 మార్చి 31 నాటికి దేశం నక్సలిజం నుండి పూర్తిగా విముక్తి పొందాలనే ప్రధానమంత్రి గారి సంకల్పాన్ని ప్రస్తావించారు. ఇటీవల నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో అనేక మంది లొంగిపోయిన విషయం సంతోషకరమని అన్నారు. "దేశ సేవలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు వృథా కావు. మన రాష్ట్రంలో ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు పోలీసు సిబ్బంది సహా దేశవ్యాప్తంగా ప్రాణాలు అర్పించిన 191 మంది అమరవీరుల కుటుంబాలకు మనస్ఫూర్తిగా వందనాలు తెలియజేస్తున్నానన్నారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకునే పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం మన దేశానికి గర్వకారణమైన రోజని. ఈ రోజు దేశవ్యాప్తంగా పోలీసు సిబ్బంది తమ కర్తవ్య నిష్ఠను, త్యాగాన్ని స్మరించుకుంటూ, ప్రజల భద్రత కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల జ్ఞాపకాలను గౌరవంగా తలచుకుంటాం," అని అన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం వివిధ విధాలుగా శాంతి భద్రతల పరిరక్షణలో,దేశ సరిహద్దుల భద్రతలో, అంతర్రాష్ట్ర నేరాల నిర్మూలనలో, టెర్రరిజం, నక్సలిజం వంటి అంతర్గత ముప్పులను ఎదుర్కొనడంలో అనేక మంది భద్రతా దళాలు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అహర్నిశలు కృషి చేస్తున్నారని, "వాళ్ల కర్తవ్యనిబద్ధత, ధైర్యం, త్యాగం ఫలితంగానే ఈ రోజు మనం శాంతి, భద్రత, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాం అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు, సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు తమ జీవితాలను అర్పించిన అమరవీరుల కుటుంబాలకు మనమందరం గౌరవప్రదమైన నమస్కారం తెలియజేయాలని అన్నారు. "పోలీసు సేవ అనేది కేవలం ఉద్యోగం కాదు, అది ఒక మహత్తరమైన బాధ్యత. ఎప్పుడు, ఎక్కడ ప్రమాదం ఎదురైనా ముందుగా స్పందించేది పోలీసులు. ఇలాంటి సేవా భావం ప్రతి పోలీసు సిబ్బందిలో సజీవంగా ఉండాలి. అమరవీరుల త్యాగాలు మనకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్.పి లు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ, అమవీరుల కుటుంబ సభ్యులను సన్మానించి మొమెంటో లు అందజేసి అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుడ చైర్మన్ దివాకర్ రెడ్డి, టిటిడి మెంబెర్ భాను ప్రకాశ్ రెడ్డి, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, అడిషనల్ ఎస్.పి లు, డి.ఎస్. పిలు, అమవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సోలార్ ప్రాజెక్టు కోసం భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలి

#### – జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, అక్టోబర్ 21 :** సోలార్ ప్రాజెక్టు కోసం భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోలార్ ప్రాజెక్టు కోసం భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంబదూరు మండలంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు కోసం 5,276.81 ఎకరాల భూమిని గుర్తించగా, ఇందులో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 4,292.28 ఎకరాల గుర్తింపు పూర్తి కాగా, పెండింగ్ ఉన్న 984.53 ఎకరాల భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యతగా తీసుకుని భూసమస్యల పరిష్కరించాలని, పూర్తి అయిన భూములకు సంబంధించి లీజు అగ్రిమెంట్ కూడా చేపట్టాలన్నారు. వీలైనంత వరకు రైతులను ఒప్పించి భూ సేకరణ చేయాలని, సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. నెలాఖరు నాటికి మళ్లీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అప్పటిలోగా భూముల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, సర్వే ఎడి రూప్లనాయక్, ఎపి ఎన్.జి.ఈ.ఎల్ (ఎన్.టి.పి.సి) డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, కంబదూరు తహసీల్దార్ బాలకిషన్, ఎన్.టి.పి.సి అధికారులు శివకుమార్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుత్తి మండలంలో ఏర్పాటు చేసే సోలార్

# రంగుల ఆహారంతో జబ్బున పడుతున్న ప్రజలు


### – కల్తీ నియంత్రణ చేయలేక ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు – జాడే లేని ఆహార నియంత్రణ అధికారులు

### – డా. ముచ్చుకోట సురేష్ బాబు, అధ్యక్షులు, ప్రజా సైన్స్ వేదిక



**అనంతపురం, పెన్ పవర్ అక్టోబర్ 21 :** పండుగ రోజుల్లో పిండివంటలు, స్వీట్లు, కారా కొనడం ఆనవాయితీ. ఇంట్లో చేసుకోలేని వారు, ఓపిక లేని వారు బయట కొనడం సాధారణం. ఈ మధ్య కల్తీ ఆహార పదార్థాలు సాధారణం అయిపోయింది. నగరాలు, జనసందడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తినుబండరాలు అమ్మేవారు అధిక మోతాదులో రంగులు అద్దుతున్నారు. ఎర్రటి గోబీ మంచూరియా, జాంగ్రీ జిలేబి ఆకుపచ్చని మిల్క్ కోవా, పేగులు చికెన్ వేస్ట్ తో కలిపిన కార్న్ పౌడర్ తో రంగులద్ది చేసిన చికెన్ పకోడీ, రంగు రంగుల ఐస్క్రీమ్ సర్వాంత ర్యామిగా ఉన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు చోద్యం చూస్తున్నారు. కల్తీ ఆహారాలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది, కల్తీ ఆహారం వల్ల దీర్ఘకాలంలో మధుమేహం, అధిక రక్తపోటు వంటి అనారోగ్య సమస్యలు చుట్టు ముడతాయి. జీర్ణకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులకు దారితీస్తుంది. రోడ్డు పక్కన ఆహారాలు సాధ్యమైనంత వరకూ తినకపోవడమే మంచిది.

దేశంలో రోజు రోజుకు ఆహార కల్తీ ఎక్కువ అయిపోతుంది. ఏది కొనాలి అన్న.. తినాలి అన్న భయపడే రోజులు వచ్చాయి. వారి వ్యాపారం పెంచుకోవాలి అని ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు, దీంతో వారి వ్యాపారమే కాదు ఆస్పత్రులు కూడా నిండిపోతున్నాయి. డాక్టర్లకు కూడా ఈ ఆహార కల్తీ బాగా కలిసొస్తుంది అనే చెప్పాలి. టీ, కాఫీ, పాలు, పిండి, నూనెలు, మాంసం, కంది పప్పు, మిరియాలు, జీలకర్ర, బియ్యం ఇలా నిత్యం వినియోగించుకునే అన్ని పదార్థాలు కాదేది కల్తీకి అనర్థం అన్నట్టుంది పరిస్థితి. కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారులు సరుకులు కల్తీ చేస్తుండడం, వినియోగదారుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతీస్తోంది. నకిలీ వస్తువులను నియంత్రించాల్సిన విభాగాలు బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతూ ఆహార పదార్థాలపై పన్నుల రూపంలో వసూలు చేస్తున్న మొత్తంలో నామ మాత్రపు సొమ్ము నైనా కల్తీ నియంత్రణ, నిరోధానికి ఖర్చు పెట్టడం లేదన్న ఆరోపణలున్నాయి. నకిలీ సరకులపై న్యాయ స్థానాలు స్వయంగా కేసుల్ని స్వీకరించి, మొట్టికాయలు వేసినా, అధికార యంత్రాంగం మందగమనం వీడలేదు. కల్తీ వస్తువులను విక్రయించే వారిపై దాడులు తూతూ మంత్రమే ఆపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వినియోగదారులు కూడా కల్తీ ఆహార వస్తువులేవీ, అసలువేవో తెలుసుకోవడం అవసరం. ఇందుకు 'భారతీయ ఆహార పరిరక్షణ, నాణ్యత ప్రమాణాల సంస్థ' కొన్ని చిట్కాలు సూచిస్తోంది. త్వరగా కల్తీని గుర్తించే పరీక్ష (డీ.ఏ.ఆర్.టి) పేరున వీటిని కరదీపిక పొందుపరిచింది. ఈ మధ్యకాలంలో చికెన్ లాలి పాప్, పకోడీ లో చికెన్ వేస్ట్ అయిన కాళ్ళు, స్కిన్, ప్రేగులు కలపడం సాధారణం. హై వే డాబా లో మాంసంలో కుళ్ళినవి పెడుతున్నారని, చికెన్ బిర్యానీ బదులు కుక్క బిర్యానీ పెడుతున్నారని ఇలా చాల వార్తలు చదువుతూనే ఉన్నాం. ఒక్క మాంసమే కాదు బయట చేసే ఫాస్ట్ ఫుడ్స్ అన్నింటిలో ఆహార కల్తీ ఉంటుంది. అన్ని కూడా ఆహారంలో కల్తీ అవుతూనే ఉంటున్నాయి. పరిమితికి మించి రంగులు వాడకం ఎక్కువగా ఉంటున్నది. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ కాపీ టీ స్టాల్స్ లో సింథటిక్ పాలు వినియోగం ఎక్కువగా ఉంటున్నది. ఇక ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లలో కల్తీ నూనెలు ఎక్కువగా వినియోగిస్తున్నారు. పానీ పూరి చేసే ఇళ్లల్లో పందులు కూడా నివసించవు. ఫ్రూట్ సలాడ్, ఐస్ క్రీమ్, ఐస్, నూడుల్స్ తయారు చేసే ప్రదేశాలలో శుచి





శుభ్రత పాటించక అవి తిన్న వారు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్లు ప్రతి రోజు తనిఖీ చేయాలి, తయారీ కేంద్రాలను పరిశీలించాలి, ఎక్కువ మోతాదులో రంగుల వాడకాన్ని , కల్తీ పాల వాడకాన్ని నియంత్రించి తగిన చర్యలు తీసుకోవాలి. మన చేతిలో లేని పరిష్కారాల విషయానికి వస్తే రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి లేకపోతే వ్యవసాయం చేసే సంఖ్య తగ్గి, కల్తీ ఇంకా పెరుగుతుంది, అలాగే రేట్లు ఇంకా ఇంకా పెరుగుతాయి. కల్తీ మీద ప్రచారం విస్తృతంగా పెరగాలి. వాటి వల్ల కీడు ప్రజలకు తెలియజేయాలి. ఫెర్టిలైజర్స్ వాడకం, కాన్సర్ కారణం అనే విషయాన్ని కూడా తెలియజేయాలి. ఆరోగ్య తనిఖీ అధికారులు సంఖ్య పెరగాలి, వారి అధికారాలు పెరగాలి, కఠిన శిక్ష పడాలి. అలాగే ప్రభుత్వం సేంద్రియ ఆహారాన్ని చౌకగా ఉండేట్లు చూడాలి మంచి ఆహార అలవాట్లు, ఆరోగ్య అలవాట్లు వాటి వల్ల లాభాలు చెప్పి ప్రోత్సహించాలి, అప్పుడు ప్రజలు సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి పెరుగుతుంది, రేట్లు తగ్గుతాయి. ఇండ్లలో, డాబాల మీద, పెరటి తోటల పెంపకాన్ని, ఆర్గానిక్ కూరగాయలు పండ్లు పెంచుకోవాలి. బియ్యం, పప్పులు, ఉప్పు, చింతపండు సంవత్సరంలో రెండు సార్లు పెద్ద మొత్తంలో కొంటే కల్తీ బారి నుండి తప్పించుకోవచ్చు , నిలవ చేసుకోవడం కష్టంగా భావించి వాటికి చీమల మందు, లక్ష్మణ రేఖలు ప్రయోగించి కలుషితం చేస్తున్నారు.

## నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, పెన్ పవర్ అక్టోబర్ 21 :** నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఏపిఐఐసి జెడ్ఎమ్ ను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఏపిఐఐసి ప్రాజెక్టులు, భూసేకరణ అంశాలపై కలెక్టర్ ఏపిఐఐసి, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా పైప్ లైన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న 3 కిలోమీటర్ల ఉన్న భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు... ఎమ్ఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటుకు సంబంధించి అడ్వాన్స్ పొజిషన్ కొరకు గాను ఫైల్ సర్కులేషన్ చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు... డ్రోన్ సిటీ కి సంబంధించి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి పెగ్ మార్కింగ్ చేయాలని కలెక్టర్ ఏపిఐఐసి జెడ్ఎమ్ ను ఆదేశించారు...ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కూడా పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపిఐఐసి జెడ్ ఎం మధుసూదన్ రెడ్డి, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## కడప జిల్లా ఎస్.పిని కలిసిన కాంగ్రెస్ పార్టీ

### కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్‌డి విజయ జ్యోతి



**కడప పెన్ పవర్ అక్టోబర్ 21 :** కడప జిల్లా ఎస్.పి.ఆఫీస్‌లో మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు ఈ సందర్భంగా ఎస్. పి.గారు జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి గారిని జిల్లాలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ గౌస్ పీర్, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ , బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష తదితరులు పాల్గొన్నారు.

### ఈశాన్య రుతుపవనాల ప్రభావంపై

## కలెక్టర్ సమీక్షా సమావేశం



**తిరుపతి,పెన్ పవర్ అక్టోబర్, 21 :** ఈశాన్య రుతుపవనాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని, తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో భారీ వర్షాలు, వరదలమరియు ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే నష్టాలను తగ్గించడానికి ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకోవడం విషయంపై సమగ్ర దిశానిర్దేశాలు జారీ చేశారు. అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ప్రతి శాఖకు వేర్వేరు బాధ్యతలు విధించబడి, ముందస్తు సూచనలు మరియు అప్రమత్తత చర్యలు చేపట్టాలని సూచించారు. తిరుపతి మున్సిపల్ కమీషనర్లు లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించి, వరద నీరు పంపించే వ్యవస్థలు సక్రమంగా పనిచేయించేలా చూడాలని, అవసరమైనయెడల సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాథమిక చికిత్స, ఔషధాలు సరఫరా వంటి అంశాలలో ఆరోగ్యశాఖకు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, పశు సంరక్షణ విభాగం పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు ప్రణాళికలు రూపొందించాలని, వ్యవసాయం, ఉద్యాన శాఖ రైతులకు వరద ప్రభావాలను తగ్గించుకునే మార్గాలు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైనచోట రిలీఫ్ సెంటర్లకు ప్రజలను తరలించుటకు అన్నీఏర్పాట్లుచేయాలని సూచించారు. రోడ్లు, విద్యుత్, తాగునీటి, ఆరోగ్య మరియు అగ్నిమాపక శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెందిన ప్రమాదకర స్థితిలో ఉన్న భవనాలను గుర్తించాలన్నారు. ముఖ్యంగా పాత పాఠశాల భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయ భవనాలను గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారు ఆదేశించారు. ఈ సందర్భంగా తిరుపతి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్(ఫోన్ నెం. 0877-2236007) ప్రారంభించబడింది. అదేవిధంగా ప్రతి రెవెన్యూ డివిజన్ మరియు మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ గారు సూచించారు. అన్ని ఆర్డీవోలు మరియు తహసీల్దార్లు తమ పరిధిలోని శాఖలతో సమీక్షా సమావేశాలు నిర్వహించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాప్రజాలందరూ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తమ ప్రాంత అధికారులను సంప్రదించాలనీ, అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలు మానుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విపత్తు సమయంలో తగిన విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి గంటకు నివేదికలు సమర్పించాలని, అప్రమత్తత చర్యలలో ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రజల రక్షణ, ఆహారం, నీరు మరియు ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని, ఈ నియమాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రపంచంలో మేటి యూనివర్సిటీగా వైవియును నిలపడమే మా లక్ష్యం

### ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**కడప పెన్ పవర్ అక్టోబర్ 21 :** నాణ్యమైన బోధన పరిశోధన ఆధునిక నైపుణ్యతలే లక్ష్యంగా ప్రణాళికలు స్వయం సమృద్ధి దిశగా అడుగులు వచ్చే మూడేళ్లలో రాష్ట్రము లో వైవియూ నెంబర్వన్ విశ్వవిద్యాలయంగా నిలపాలన్నదే మా లక్ష్యం న్యాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్, ఉత్తమ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంక్ కోసం శ్రమిస్తాం. డిసెంబర్ 31లోపు కాన్వకేషన్ నిర్వహిస్తాం విలేకరుల సమావేశంలో వైవియూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్. సరికొత్త ప్రణాళికలతో యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని దేశంలో మేటి యూనివర్సిటీ గా, విద్యార్థులను అత్యున్నత మానవ వనరుగా తయారు చేసే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని యోగివేమ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలోని తన చాంబర్లో ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ విలేకరుల సమావేశంలో పరిపాలన భవనంలోని తన చాంబర్లో మాట్లాడుతూ నాణ్యమైన బోధన, పరిశోధన, ఉద్యోగ నైపుణ్యాలు ప్రాధాన్యత అంశాలుగా తీసుకున్నానన్నారు. గతంలో తాను పనిచేసిన విశ్వవిద్యాలయం బెస్ట్ ప్రాక్టీసెస్ ఇక్కడ అమలు చేస్తామన్నారు. ఈ మూడేళ్లలో వరల్డ్ క్లాస్ యూనివర్సిటీ గా తయారు కావడానికి వ్యూహాలు రచిస్తున్నామన్నారు. మా విశ్వవిద్యాలయంలో 98 మంది రెగ్యులర్ ఫ్యాకల్టీ ఉన్నారని అంతర్జాతీయ స్థాయిలో పోస్ట్ డాక్టొరల్ ఫెలోషిప్ లు కలిగి ఉండటం, 1700 పరిశోధన పత్రాలు స్కోప్, వెబ్సోర్ట్ వంటి ప్రామాణిక జర్నల్స్ లో పబ్లిష్ అవడం విశ్వవిద్యాలయ ప్రగతికి నిదర్శనమన్నారు. భవిష్యత్తులో వీరు నిర్వహించే క్రియాశీలక పాత్రతో విశ్వవిద్యాలయం నెంబర్ వన్ గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

యోగి వేమన విశ్వవిద్యాలయం 2031 నాటికి సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించుకుంటుందని ఆనాటికి ఆరేళ్ల దీర్ఘకాలిక లక్ష్యాలను, మూడేళ్ల స్వల్పకాలిక లక్ష్యాలను నిర్దేశించుకున్నామని తెలిపారు. 2027 వ సంవత్సరంలో నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కౌన్సిల్(ఎన్.ఎ.ఎ.సి)ఎ ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించాలనే లక్ష్యంతో మేమంతా ఉన్నామన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్( ఎన్. ఐ.ఆర్.ఎఫ్) జాతీయ స్థాయిలో ఉన్నత విద్యాసంస్థలకు ఇచ్చే ర్యాంకింగ్లో వైవీయూ మొదటి వందలోను, రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాల్లో ఒకటి నుంచి 20 లోపు ర్యాంకుల్లో నిలిచేలా గట్టి ప్రయత్నం చేస్తామన్నారు. దూరవిద్య లో ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించనున్నామని, కొత్త కోర్సులను ప్రవేశపెట్టడానికి స్టాండింగ్ కౌన్సిల్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తో కలిసి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యత, ప్రమాణాలలో విద్యాలయాలను జాతీయ స్థాయి సంస్థలుగా తీర్చిదిద్దాలని లోని రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు నిష్ణాతులైన వీసీలను నియమించింది, ఆ నమ్మకాన్ని నిలిపేందుకు అందరం కృషి చేస్తున్నామని తెలిపారు. అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎ.ఎన్.ఆర్.ఎఫ్) 7 స్పోక్ యూనివర్సిటీలలో వైవీయూ నిలిచి రూ.10 కోట్ల రీసర్చ్ ప్రాజెక్టుల పొందడం గర్వకారణమన్నారు. అలానే ప్రధానమంత్రి ఉచ్చరత శిక్ష అభియాన్ ద్వారా మరో రూ.20 కోట్ల నిధులు పొంది పనులను ప్రారంభించామన్నారు. విశ్వవిద్యాలయంలోఆడిటోరియం నిర్మాణానికి, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఫెలోషిప్ ఇవ్వడానికి, ఫ్యాకల్టీని పరిశోధనలలో ప్రోత్సహించడానికి దాతల సహకారం తీసుకుంటామన్నారు. జాతీయ విద్యా విధానం- 2020 అమలు లో భాగంగా విద్యాసంస్థలు పరిశ్రమలతో అనుసంధానం సమాజంలో గుణాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు చేస్తామన్నారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులు పరిశ్రమల సమస్యలను పరిష్కరించి విశ్వవిద్యాలయ ఆర్థిక వనరులను సొంతంగా సమకూర్చుకుంటుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధులకు తోడు ఆర్థిక స్వీయ సమృద్ధిని పెంపొందించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎడ్యుకేషన్ అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ తగ్గట్లు మల్టీ డిస్ప్లినరి సిలబస్, డేటా సైన్స్ ,ఫేషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ వంటి సిలబస్ ను రూపకల్పన చేసి అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్యాలను నేర్పనున్నామన్నారు. విశ్వవిద్యాలయానికి ప్రముఖులను ఆహ్వానించి ఉపన్యాసాలు ఇప్పిస్తామన్నారు. లో ఆన్లైన్ పాఠాలు వినేలా వారికోసం స్టూడియోను నిర్మించనున్నామని తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెంట్ కృతజ్ఞానాన్ని అందరి విద్యార్థులకు అందేలా చూస్తామన్నారు. స్వయం, ఎన్పీటీఈఎల్ అందించే కోర్సులను ప్రతి విద్యార్థి అందుకునేలా చూస్తానన్నారు. జాతీయ అంతర్జాతీయ సంస్థలతో మెమొరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ కుదుర్చుకొని విద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. జిల్లా కలెక్టర్ వారి సాకారంతో ప్రభుత్వ పథకాలపై పరిశోధనలు చేసేలా చూస్తానన్నారు. బోధన నా బలం, బోధన పరిశోధన నాకు రెండు కళ్లులాంటివని ఈ క్రమంలో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (యు.జి.సి , ఎన్.ఈ. టి) లో నా విద్యార్థులంతా అర్హత సాధించేలా తానే స్వయంగా తరగతులు తీసుకొని పరీక్షలలో రాణించేలా తయారు చేస్తానని తెలిపారు. ఒక ప్రధాన పత్రికలో పదేళ్లుగా కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ రాస్తున్న దృష్ట్యా ఈ జిల్లా విద్యార్థులకు ఆన్లైన్ ఆఫ్లైన్ విధానంలో కౌన్సిలింగ్ సజెషన్ ఇస్తామన్నారు. అలానే ప్రతి డిగ్రీ కళాశాలలో కెరీర్ కౌన్సిలింగ్ సెల్లు ఏర్పాటు చేసి ఇన్చార్జీలను నియమిస్తామని తెలిపారు. ఆలోచనలను విద్యార్థుల అవసరాలను, అసౌకర్యాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు సజెషన్ బాక్సులను ఏర్పాటు చేస్తామన్నారు. రెండు మూడు నెలలకోసారి నేరుగా తాను విద్యార్థులతో సమావేశమై వారితో ఆలోచనలను పంచుకుంటానన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రణాళిక రూపకల్పన చేశామని మూడేళ్ల కాలంలో వైవియును మొదటి ఆప్షన్‌గా తీసుకునేలా సంస్థను తీర్చిదిద్దుతామన్నారు. ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత పాత్రికేయులపై ఉందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలో సంస్థలో చిన్న లోపం కనిపిస్తే ప్రాధాన్యత అంశంగా రాస్తారని, అదే ప్రైవేట్ విద్యాసంస్థలో పెద్ద పెద్ద లోపాలు వెలుగులోకి వచ్చినా ఆ సంస్థ పేరు కూడా రాయకుండా 'ఓ ప్రైవేటు విద్యాసంస్థ'గా రాస్తారని ఉదహరించారు. మీ దృష్టికి ఏవైనా లోపాలు వస్తే తెలియజేస్తే సరిదిద్దుకుంటామన్నారు. రాబోయే తరానికి ప్రభుత్వ విద్యాసంస్థలను ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపైందన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మా మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ సారథ్యంలో విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రంథాలయ సమయ వేళలను పెంచుతున్నట్లు స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిని వివరించారు. ఐ క్యు ఏ సి డైరెక్టర్ డాక్టర్ ఎల్ సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ అనేక విద్యాసంస్థల్లో ప్రస్తుత వైస్ ఛాన్సి లర్ పనిచేసిన దృష్ట్యా ఆయన అనుభవం విశ్వవిద్యాలయ ప్రగతికి తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డైలీ మానిటరింగ్ మెకానిజం ను అభివృద్ధి చేస్తున్నారని, యుద్ధ ప్రాతిపదికన విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజా సంబంధాల సంచాలకులు డా.పి.సరిత విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ఎలక్ట్రానిక్ మీడియా చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సమావేశంలో వై వి యూ అడిషనల్ పబ్లిక్ రిలేషన్ సెల్ ఆఫీసర్ డాక్టర్ కె శ్రీనివాసరావు డాక్టర్ టి సురేష్ బాబు పాల్గొన్నారు.

## వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి






**కర్నూలు ,పెన్ పవర్ అక్టోబర్ 21 :** జిల్లాలో మిశ్రమ పంటలను ప్రోత్సహించాలని , పంట నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని , వలసలు నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంకాలం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి నిర్వహించి సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ...జిల్లాలో ఉల్లి ,టమోటా ,పత్తి ,మిరప ,శనగ మొదలగు పంటలను ఈ సంవత్సరం ఖరీఫ్ మరియు రబీలో ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు , ఒక ఎకరా కు ఎంత దిగుబడి వస్తుంది , రైతుకు ఎంత ఖర్చు అవుతుంది , గిట్టుబాటు ధర ఎంత వస్తుంది , ఏ విధంగా పంట నష్టం జరుగుతుంది పంట నష్ట కు నివారణ చర్యలు , పంటలు నిల్వ చేసుకోవడానికి అవసరమైన గిడ్డంగులు ఏర్పాటు , వాతావరణ పరిస్థితులు మొదలగు విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మిశ్రమ పంటలు వేసే విధంగా రైతులను ప్రోత్సహించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులను నిర్ణీత సమయంలోనే పంటలు వేసుకునే విధంగా అవగాహన పరచాలని , పంట మార్పిడి , మిశ్రమ పంటలు వేయడం వల్ల రైతులు నష్టపోరన్న విషయాన్ని వారికి ఆదర్శ రైతులు , రైతు సేవా కేంద్రాలు మరియు ఎఫ్.పి.ఓ ల ద్వారా తెలియజేసి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి పంటకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునే విధంగా చర్యలు సిద్ధం చేసుకుని ఉండాలని అధిక వర్షాల వలన మరియు వర్షాభావం వలన జాగ్రత్తలు పాటించి ఎటువంటి పరిస్థితుల్లోనూ పంట నష్టాలు జరగకూడదని రైతులకు గిట్టుబాటు ధరలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉల్లి ప్రాసెసింగ్ మరియు టమాటో ప్రాసెసింగ్ యూనిట్లను పెంచే చర్యలు తీసుకోవాలని , స్వయం సహాయక సంఘాల మహిళలకు మరియు రైతులకు మేకలు , గొర్రెలు , గేదల కు రుణ సౌకర్యం కల్పించి , పాల ఉత్పత్తి జరిగే లాగా చర్యలు తీసుకొని వాటి ద్వారా వారికి ఆదాయం సమకూర్చే చర్యలు తీసుకోవాలని ఆ విధంగా చేయడం వలన వారిని వలసలకు పోకుండా ఆపాలని , వారి పిల్లల చదువులు ఆగిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి ఆర్ డి ఎ పిడి రమణారెడ్డి , డ్వామా పీడీ వెంకటరమణయ్య , పశుసంవర్ధక శాఖ జెడి శ్రీనివాసులు హార్టికల్చర్ ఏడి రాజ కృష్ణారెడ్డి , సెరికల్చర్ ఏడి ఆంజనేయులు , మార్క్ఫెడ్ డిఎం గద్వాల రాజు , మార్కెట్ యార్డ్ ఏడి నారాయణమూర్తి , ఫిషరీస్ డిడి రంగనాథరావు , అగ్రికల్చర్ ఏడి రాజశేఖర్ , నాబార్డ్ మేనేజర్ సుబ్బారెడ్డి , ఎల్డియం రామచంద్ర రావు మొదలగువారు పాల్గొన్నారు.

## వైవీయులో ఘనంగా వరల్డ్ స్టాటిస్టికల్ డే



**కడప పెన్ పవర్ అక్టోబర్ 21 :** దైనందిన జీవితంలో ప్రతిదీ డేటా తోనే ముడిపడి ఉందని దాని ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని యోగివేమన యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. నాల్గవ వరల్డ్ స్టాటిస్టికల్ డే సందర్భంగా యోగివేమన యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ కీలకోపన్యాసం చేస్తూ గణాంకాలు సమాజానికి అద్దంలా పనిచేస్తాయని, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఊతంగా నిలుస్తాయని తెలిపారు.డేటా ప్రాధాన్యత, డేటా ఎలా ఉపయోగించాలి, ఎలా సద్వినియోగం చేసుకోవాలి, దాని మూల్యాంకనాన్ని చేసే విధానం, పరిరక్షణ సంబంధించి ఉదాహరణలతో అవగాహన కల్పించారు. రీసెర్చ్ స్కాలర్ లు వారి పరిశోధనలలో స్టాటిస్టికల్ టూల్స్ ఉపయోగించడం వల్ల గణనలు సులభతరం చేయవచ్చన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ స్టాటిస్టిక్స్ సంబంధించిన టూల్స్ ని క్షుణ్ణంగా నేర్చుకొని వాటికి సంబంధించిన సర్టిఫికెట్ కోర్సులను చేస్తే మంచి వేతనాలతో ఉద్యోగాలు పొందుతారని తెలిపారు. తనే స్వయంగా క్లాసులు తీసుకుని మరింత లోతైన అవగాహనను కల్పిస్తానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్, ఎఐఎస్ హెచ్చు నోడల్ ఆఫీసర్ ఆచార్య కాత్యాయిని సమావేశాన్ని సమన్వయం చేశారు. కార్యక్రమంలో టీచింగ్ అసిస్టెంట్ డా. హరినాథ్, యూనివర్సిటీ అధ్యాపకులు,స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో జిఎస్టీ 2.0 సంస్కరణలపై నెలరోజుల అవగాహన కార్యక్రమాల ముగింపు



**నంద్యాల పెన్ పవర్, అక్టోబర్ 21 :** జిల్లాలో జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ- సూపర్ సేవింగ్స్) సంస్కరణలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెలరోజులపాటు చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ మరియు నోడల్ అధికారి మురళీ మనోహర్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిఎస్టీ 2.0 (ఉత్సవ్) అవగాహన కార్యక్రమాల ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహర్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ మార్గదర్శకత్వంలో జిల్లాలోని అన్ని విభాగాల సహకారంతో జిఎస్టీ 2.0 (ఉత్సవ్) అవగాహన కార్యక్రమాలు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకొని ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించామని తెలిపారు. జిఎస్టీ సంస్కరణలు వ్యాపారులు, వినియోగదారుల మధ్య సులభమైన పన్ను విధానం, పారదర్శకతను తీసుకురావడమే లక్ష్యమని ఆయన వివరించారు. గతంలో ఉన్న నాలుగు జిఎస్టీ స్లాబ్‌లు (5%, 12%, 18%, 28%) ను సంక్షిప్త పరచి రెండు స్లాబ్‌లుగా మార్చడం, కొన్ని వస్తువులపై పన్ను పూర్తిగా తొలగించడం వంటి కీలక మార్పులను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించామని తెలిపారు. జిఎస్టీ 2.0 సంస్కరణల వల్ల చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి దారులు, వినియోగదారులకు లాభం కలుగుతోందని పేర్కొన్నారు. మొదటి వారం మెప్మా, గ్రామ సచివాలయ సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, రెండవ వారం వ్యవసాయ అనుబంధ శాఖలతో, మూడవ వారం మున్సిపల్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమ శాఖల సిబ్బంది, నాలుగవ వారం టూరిజం, రవాణా, విద్యుత్ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించామని తెలిపారు. స్థానిక వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరిపి, సంస్కరణల ప్రభావంపై సవివరంగా వివరణ ఇచ్చామని తెలిపారు. జిల్లాలో జిఎస్టీ 2.0 పై ప్రజల్లో సానుకూల స్పందన లభించిందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత సులభమైన సేవలు అందించేందుకు హెల్ప్‌లైన్, సలహా డెస్క్‌లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో ఈ అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా పూర్తయ్యాయని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 22వ తేదీ నుండి అమలు చేస్తున్న కొత్త జిఎస్టీ విధానం వల్ల నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలపై పన్ను తగ్గింపుతో ప్రజలకు నేరుగా లాభాలు కలుగుతున్నాయని అన్నారు. ప్రజలలో పన్నుల అవగాహన పెరగడం వల్ల మార్కెట్‌లో పారదర్శకత, వినియోగదారుల విశ్వాసం పెరుగుతుందని చెప్పారు. అంతకుముందు డిఇఓ ఆధ్వర్యంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, జిఎస్టీ అంశంపై ప్రదర్శనలు జరిగాయి. విద్యార్థులు తమ ప్రతిభతో జిఎస్టీ మార్పులను సృజనాత్మకంగా ప్రతిబింబించి ఆహుతులను ఆకట్టుకున్నారు.



# వర్షాకాలం నేపథ్యంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి





తిరుపతి,పెన్ పవర్ అక్టోబర్, 21 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో కూడిన పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మద్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు,మునిసిపల్ కమీషనర్లు, తాహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, మండల అధికారులు తదితరులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు, కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్, వర్షాకాల నేపథ్యంలో తదితర అంశాలపై జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా .ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కార%శీ% చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలన్నారు. ప్రతి సోమవారం అన్ని మండల, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జిదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలన్నారు. అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు ప్రతి అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధాన%శీ%గా విని సంతృప్త స్థాయిలో పరిష్కార%శీ% చూపాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పి.జి.ఆర్.ఎస్ కు వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ కు సంబంధించి విభాగాధిపతి (%ూణ%) స్థాయి నుండి మండల స్థాయి వరకు విభాగాల పనితీరును పర్యవేక్షించడానికి రాష్ట్రంలో 512 కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ గుర్తించబడ్డాయని, అందులో మండల మరియు జిల్లా స్థాయిలో 322 కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (%ఖూ×%లు) గుర్తించబడ్డాయన్నారు. ఈ ప్రగతి నివేదికలు నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక మరియు వార్షిక నాలుగు భాగాలు గా విభజించబడ్డాయని, పర్యవేక్షణ మరియు మూల్యాంకనం కోసం వాటిని విభజించి కార్యదర్శులు, రాష్ట్ర %ూణూ%, జిల్లా స్థాయి అధికారులు మరియు మండల స్థాయి అధికారులకు కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి జిల్లా అధికారి మండల స్థాయి డేటా ఎంట్రీ కోసం తమ అధికార పరిధిలోని మండల అధికారులను గుర్తించి మ్యాపింగ్ చేయాలని, ఒకే మండలంలో ఇద్దరు మండల అధికారులు ఉన్న సందర్భాల్లో జిల్లా అధికారి ఒక అధికారిని లీడ్ మండల అధికారిగా నియమిస్తారని, ఆ మండలం కోసం డేటా ఎంట్రీ కార్యకలాపాలను పర్యవేక్షించడం మరియు సమన్వయం చేయడం లీడ్ మండల అధికారి మరియు జిల్లా అధికారులదే బాధ్యతని తెలిపారు. కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ మండల స్థాయి డేటా ఎంట్రీ, జిల్లా స్థాయి డేటా ఎంట్రీ, బాధ్యతాయుత స్థాయి, మండల అధికారులు,జిల్లా అధికారులు సంబంధిత మండలానికి డేటా నమోదు జిల్లా స్థాయి డేటా నమోదు మరియు ధ్రువీకరణ, మండల డేటా ఆమోదం మండల అధికారులు లక్ష్యాన్ని మరియు సాధించిన డేటాను సమర్పణకు ముందు ధృవీకరించాలని ఆదేశించారు. నెలవారీ లక్ష్యం లో సాధించిన దాని మధ్య ఏమైనా వ్యత్యాసం ఉన్నా, జిల్లా పనితీరుపై ప్రభావం పడుతుందని, కావున జిల్లా అధికారులు డేటాను ఎటువంటి పొరపాట్లు జరగకుండా సమన్వయంతో నమోదు చేసి సమర్పించాలని ఆదేశించారు. జిల్లా అధికారులను నామినేట్ చేయడానికి విభాగాధిపతులు (%ూణ%లు) బాధ్యత వహిస్తారని, వారికి జిల్లా స్థాయిలో డేటా ఎంట్రీని నిర్వహించే బాధ్యత అప్పగించబడుతుందని తెలిపారు. రాబోవు కాలంలో వర్షాలు రానున్నందున నేపథ్యంలో సంబందిత అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లను జాగ్రత్తగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా పోలీసు శాఖ వారు లోతట్టు చెరువు ప్రాంతాల వద్ద, కాజ్ వే లవద్ద, బ్యారికేడ్స్ ఏర్పాటు చేసి పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయాలని అటు వైపు ప్రజలను రానీయకుండా సంబందిత రెవెన్యు సిబ్బంది సమన్వయంతో అప్రమత్తం పరచాలని సూచించారు.డివిజన్ స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయిలలో వర్షాకాలం నందు ఎలాంటి అవాంచనీయ మైన సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రెవెన్యు సిబ్బందికి తెలిపారు. ఈ నేపథ్యంలో వర్షాకాలం నందు డ్రైనేజ్ కాలువలను శుభ్రపరచాలన్నారు. అలాగే జిల్లాలోని అంగన్వాడీ, ప్రైమరీ స్కూల్ లలో శిథిలావస్థలో ఉన్న భవనాలను, పెచ్చులూడిన భవనాలను గుర్తించి వాటిని సంబందిత గ్రామ పంచాయతీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించి భవనాల సామర్థ్యం సరిగా లేనటువంటి భవనాలను గుర్తించి అనువైన భవనాలలోకి మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఏవైనా అవాంచనీయ సంఘటనలు జరిగితే పూర్తిబాధ్యత రెవెన్యు అధికారులదే అని హెచ్చరించారు. విద్యుత్ శాఖకు సంబంధించి వర్షాల నేపథ్యంలో ఈదురు గాలులు వీచే సమయాల్లో చెట్లు పడిపోవడం, కరెంట్ పోల్స్ విరిగిపోవడం, విద్యుత్ వైర్లు తెగిపోవడం వంటి సమస్యలు ఏర్పడుతాయన్నారు. అలాంటి సందర్భాలలో పోల్స్, వైర్లు, సిబ్బందిని సిద్దంగా ఉంచుకొని ఎప్పటికప్పుడు విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, పారిశుద్ధ్య నిర్వహణ లోపం లేకుండా నగరపాలక సంస్థ, మునిసిపల్, పంచాయతీ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మెడికల్ అధికారులు పి.హెచ్.సి ల పరిధిలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాల న్నారు. .అందుకు సంబందించిన మందులను కూడా సిన్దంగా ఉంచుకొని అవసరం మేరకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మురుగు కాలువల వద్ద నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తిసుకోవాలని జిల్లా పంచాయతి అధికారికి సూచించారు. పంచాయత్ రాజ్ ఇంజనీర్లు ఆర్.డబ్ల్యు.ఎస్ శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలలో సంక్షేమ శాఖల అధికారులు సంబందిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. అట్టి భవనాలను సంబందిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పిల్లలకి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే భవనాల నందు మరమ్మత్తులు ఉన్నచో వెంటనే మరమ్మత్తులను చేపట్టాలని, అలా వీలు కాని పక్షంలో పిల్లలను సురక్షితమైన భవనాలలోకి తరలించాలన్నారు. ఈ అంశాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మున్సిపల్ అధికారులు పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మండల అధికారులు, సంబందిత శాఖాధికారులు సమన్వయంతో తరచూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రోడ్లు, డ్రైనేజీలు, కాలువలు, చెరువు గట్టులు, బ్రిడ్జిలు, లోతట్టు ప్రాంతాల వద్ద ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా చూడాలన్నారు. మందస్తు చర్యలలో భాగంగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించి ఎటువంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం సంభవించకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జూమ్ కాన్ఫెరెన్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్, జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ నారాపు రెడ్డి మౌర్య, తిరుపతి,శ్రీ కాళహస్తి, సూళ్ళూరుపేట ఆర్డిఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, అడిషనల్ ఎస్.పి రావిమనోహరాచారి, తహసీల్దార్ లు మరియు జిల్లా పంచాయతి అధికారిని సుశీల దేవి, డీ ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్, సివిల్ సప్లై అధికారి రాజు, విద్యా శాఖాధికారి కుమార్, సంక్షేమ శాఖాధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్రాజెక్టు కోసం భూముల
## గుర్తింపు సర్వే పూర్తి చేయాలి : కలెక్టర్




**అనంతపురం, అక్టోబర్ 21 :** సోలార్ ప్రాజెక్టు కోసం భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోలార్ ప్రాజెక్టు కోసం భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంబదూరు మండలంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు కోసం 5,276.81 ఎకరాల భూమిని గుర్తించగా, ఇందులో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 4,292.28 ఎకరాల గుర్తింపు పూర్తి కాగా, పెండింగ్ ఉన్న 984.53 ఎకరాల భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యతగా తీసుకుని భూసమస్యల పరిష్కరించాలని, పూర్తి అయిన భూములకు సంబంధించి లీజు అగ్రిమెంట్ కూడా చేపట్టాలన్నారు. వీలైనంత వరకు రైతులను ఒప్పించి భూ సేకరణ చేయాలని, సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. నెలాఖరు నాటికి మళ్లీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అప్పటిలోగా భూముల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, సర్వే ఎడి రూప్లనాయక్, ఎపి ఎన్.జి.ఈ.ఎల్ (ఎన్.టి.పి.సి) డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, కంబదూరు తహసీల్దార్ బాలకిషన్, ఎన్.టి.పి.సి అధికారులు శివకుమార్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుత్తి మండలంలో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టుపై గుంతకల్లు ఆర్డీఓ, గుత్తి తహసీల్దార్, తదితరులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుత్తి మండలంలో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టు భూముల గుర్తింపు సర్వే చేపట్టాలన్నారు. గుత్తి మండలంలోని బేతేపల్లి, ఊటకల్లు, ఊబిచర్ల, కరడికొండ, ధర్మపురం గ్రామాల పరిధిలో 2535.66 ఎకరాల భూమి గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, గుత్తి తహసీల్దార్ పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్‌ను
## విజయవంతం చేయండి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్


**అనంతపురం,పెన్ పవర్ అక్టోబర్ 21 :** సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో భారత ప్రభ్యత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, అనంతపురం, జిల్లా పరిపాలన శాఖ, మరియు ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి. సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబోయే సర్ధార్ 150ఏ యూనిటీ మార్చ్ పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన ఉదయం ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ జన్మదినం పురస్కరించుకుని సర్దార్ 150ఏ యూనిటీ మార్చ్ ఏక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్ పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందని, కావున జిల్లా యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జి జి .శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, కే.జయ మారుతి, యోగా మాస్టర్ ఎంబి.మహేష్ బాబు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడల నిర్వహణ కోసం సజావుగా ఏర్పాట్లు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




**అనంతపురం,పెన్ పవర్ అక్టోబర్ 21 :** అనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు - 2025ను సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు - 2025పై సంబంధిత అధికారులతో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 7, 8, 9 తేదీల్లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో జరుగుతుండగా, క్రీడలు సజావుగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. క్రీడల కోసం వసతి సదుపాయాలు, భోజనం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఆర్డీటీ స్టేడియంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఏ జిల్లాల నుంచి ఎవరెవరు క్రీడాకారులు వస్తారు అనేది ముందుగానే తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీనియర్ ఉన్నతాధికారులు వచ్చే అవకాశం ఉందని, దయాస్ ఏర్పాట్లు, మినీ టు మినిట్, ప్రోటాకాల్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల అధికారులు సమన్వయం చేసుకొని పనిచేసి రెవెన్యూ క్రీడలను విజయవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలను సమిష్టికి కృషితో విజయవంతం చేయాలన్నారు. రెవెన్యూ క్రీడలలో పాల్గొనేందుకు వచ్చే ఉద్యోగుల కోసం కుదిరినంతవరకు రాయలసీమ వంటలను పెట్టాలన్నారు. క్రీడల కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వచ్చిన వారికి తగిన సమాచారం ఇవ్వాలన్నారు. స్థానికంగా వసతి నుంచి క్రీడలు జరిగే ఆర్డీటీ స్టేడియానికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. రెవెన్యూ క్రీడలు విజయవంతం చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చేవారికోసం భోజనం, వసతి సదుపాయాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంత బాబు, ఏబీవీఎస్బి శ్రీనివాస్, ధర్మవరం ఆర్డీవో మహేష్, కదిరి ఆర్డీఓ వీవీఎస్ శర్మ, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, సెక్రటరీ సోమశేఖర్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, తహసీల్దార్ లు హరికుమార్, మోహన్ రావు, బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.


## ఈశ్వరయ్య గారికి అభినందన శుభాకాంక్షలు

**అభినందనలతో ముక్తి హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ పెన్ పవర్ కృష్ణారెడ్డి సమ్మిరెడ్డి**



కడప పెన్ పవర్ అక్టోబర్ 21 : కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఈశ్వరయ్యకి హృదయ పూర్వక అభినందనలు ...విద్యార్థి దశ నుంచి పోరాటమే ఆయుధంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సమన్యాయమే లక్ష్యంగా నమ్ముకున్న కమ్యూ నిస్టు పార్టీలో గొప్ప సైనికుడిగా పనిచేసి అంచలంచలుగా ఉన్నత స్థానానికి ఎదిగి ఎన్నో కఠోరమైన కష్టాలను ఇబ్బందులను శ్రమను ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో ఏకలవ్యుడి గుణగణాలతో తన సొంత సమర్థతతో కమ్యూనిస్టు పార్టీని ముందుకు నడిపిస్తూ తాను నడుస్తూ అమోఘమైన సేవలను కమ్యూనిస్ట్ కార్యకర్తలకు అందించి నేడు రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సంద ర్భంగా మా ఆత్మీయుడు ఈశ్వరయ్యకి హృదయపూర్వక అభినందన శుభాకాంక్షలు.




Oneness ఏకత్వం - Creation సృష్టి :

"మనమంతా ఒక్కటే, అంతేగాక సృష్టి యావత్తు కూడా ఒక్కటిగా కనిపిస్తుంది అనేదే సారం. కలయిక మరియు చర్య దాని రూపాలలో భేదానికి సంబంధించిన స్థితిని సృష్టించాయి!"

----- లాలాజీ

"In essence, we are one, rather, the entire creation seems to be one. Conjunction and action have created conditions of difference in its forms!"

------ Lalaji

## లక్ష్యాన్ని సాధించడంలో వేసే మన చిన్న అడుగులు ఎంత పెద్ద పాత్ర పోషిస్తాయో మనం ఎప్పుడైనా ఆలోచించామా?


**కడప పెన్ పవర్ అక్టోబర్ 21 :** జాదవ్ పాయెంగ్ (భారతదేశంలోని ఒక అటవీ నివాసి) జాదవ్ పయెంగ్ యొక్క ఈ ఆత్మకథ నిజంగా ఆసక్తికరంగా, స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. జీవితంలో అసాధ్యం అంటూ ఏదీ లేదని మనకు తెలియజేస్తుంది.

జాదవ్ పయెంగ్ 60 ఏళ్ల రైతు. ఐదుగురు సభ్యులున్న కుటుంబం అతనిది, ఈశాన్య భారతదేశంలో నిరాడంబరమైన ఇంట్లో నివసిస్తున్నాడు. కానీ అతను ఒంటరిగా చేసినదేమిటో తెలిస్తే మీరు చాలా ఆశ్చర్యపోతారు. ఇది మనకు స్ఫూర్తిదాయకమే అయినా, రాబోయే తరాలు కూడా అతని నుండి చాలా నేర్చుకోవచ్చు. ఓ జర్నలిస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన జీవిత విశేషాలను ఆయన పంచుకున్నాడు. విలేఖరితో ఇలా చెప్పాడు, "ప్రస్తుతం మనం కూర్చున్న ఈ ప్రదేశాన్ని మోఘోర్ ఖుంటి (పశు వుల కొట్టం) అని పిలుస్తారు. ఈ ప్రదేశం చారిత్రాత్మకంగా చాలా ప్రముఖమైనది. 1826 లో, బర్మాకు, బ్రిటిష్ వారికి మధ్య మహాయుద్ధం (మొదటి బర్మా యుద్ధం అని కూడా పిలుస్తారు), ఇక్కడ జరిగింది. 1965 - 1970 మధ్య, బ్రహ్మపుత్ర నదికి తీవ్రమైన వరద వచ్చి, ఆ వరద ఇక్కడ భయంకరమైన విధ్వంసం సృష్టించింది. ఇక్కడ ప్రతిదీ కొట్టుకుపోయింది. దీని కారణంగా ఇక్కడ 10 కిలోమీటర్ల మేర కోత ఏర్పడి మోఘోర్ ఖుంటి ఒక బంజరు భూమిగా మారిపోయింది. " 16 సంవత్సరాల వయస్సులో, కరువు కారణంగా చెట్లు, మొక్కలు, వందలాది పాములు చనిపోతున్నాయని, అడవిని కోల్పోవడం వల్ల జంతువులు పారిపోతున్నాయని, ఆ భూమి నిర్మానుష్యంగా మారిపోతోందని నేను గ్రహించాను." జాదవ్ పయెంగ్ 16 ఏళ్ల ఆ చిన్న వయసులోనే ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాడు. అతను మొదట ఒక పడవను నిర్మించాడు. ప్రతిరోజూ తన చెట్ల నుండి కొమ్మలను కత్తిరించి, 20 నిమిషాలు నడిచి, ఆపై తను నిర్మించిన పడవలో నదిని దాటి, ఆ తర్వాత మరో రెండు గంటలు నడిచి, ఒక్క చెట్టు కూడా లేని, ఆ ఖాళీ బంజరు భూమికి వెళ్ళేవాడు, అక్కడ అతను ఆ చెట్టు కొమ్మను భూమిలో నాటేవాడు. ఆ స్థలంలో ఒక్కొక్కటిగా మొక్కలు నాటడం ప్రారంభించాడు. ముందుగా వెదురు చెట్టును నాటాడు. మొదట్లో అతనికి పిచ్చి పట్టిందని అందరూ అనుకున్నారు, ఎగతాళి చేయడం మొదలుపెట్టారు. కానీ అవేమీ పట్టించుకోకుండా తన పనిని కొనసాగించాడు. క్రమంగా, అతను ఇతర జాతుల చెట్లను కూడా నాటడం ప్రారంభించాడు.

ఇది అతను ఒకటి, రెండు రోజులు, లేదా ఒకటి, రెండు సంవత్సరాలు చేసినది కాదు ... నలభై సంవత్సరాల పాటూ అనుసరించిన ప్రక్రియ - ఒక చెట్టు నుండి ఒక కొమ్మను కత్తిరించేవాడు, తరువాత మొదట కాలినడకన నడిచి, పడవలో నదిని దాటి, మళ్లీ నడిచి ఆ బంజరు భూమికి వెళ్లి చెట్లను నాటేవాడు. క్రమంగా ఆ చెట్లన్నీ ఎదగడం ప్రారంభించి ఆ బంజరు భూమి పచ్చని అడవిగా మారిపోయింది. అతను నాటిన చెట్ల విత్తనాల నుండి, మరిన్ని చెట్లు వాటంతట అవే పెరగడం ప్రారంభించాయి. చాలా సంవత్సరాల తరువాత, ఆ అడవిలో జంతువులు కనిపించడం మొదలయ్యాయి. ఏనుగులు, పులులు, ఖడ్గమృగాలు, జింకలు, అనేక ఇతర వన్యప్రాణులు ఆ అడవి, అక్కడ ఉన్న పచ్చదనం వల్ల ఆకర్షించబడ్డాయి. ఆయన ఇంకా మాట్లాడుతూ.. " చెట్ల వల్ల అక్కడి వాతావరణం కూడా మారిపోవడం మొదలయ్యింది, వ్యవసాయం చేయడం సులభమయ్యింది, దానితోపాటు జీవనోపాధి పొందడం సులువైంది." న్యూయార్క్ సెంట్రల్ పార్క్ కంటే పెద్దదైన ఆ అడవి 550 హెక్టార్లలో విస్తరించి ఉందని తెలిస్తే ఆశ్చర్యం వేస్తుంది. 2010లో జాదవ్ పాయెంగ్ గురించి స్థానిక మీడియాకు తెలియడంతో, క్రమంగా ఈ వార్త దేశమంతా ఒక సంచలనాన్ని కలిగించింది. అతను ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరు పొందాడు. భారత రాష్ట్రపతి ఆయనకు ఫోన్ చేసి అభినందనలు, అవార్డులు అందజేశారు. దేశ విదేశాలలో పర్యావరణం, వాతావరణ మార్పులపై మాట్లాడటానికి అతను ఇప్పుడు ఆహ్వానింపబడుతున్నాడు. ఒక సాధారణ రైతు నుండి లక్షలాది మందికి ఆదర్శంగా నిలిచాడు. 40 సంవత్సరాల తరువాత, అతను ఇప్పటికీ క్రమం తప్పకుండా చెట్లను నాటతాడు, కానీ ఇప్పుడు అతని తదుపరి లక్ష్యం కొంచెం భిన్నమైనది. ఇప్పుడు తన స్నేహితుడితో కలిసి చెట్లను ఎలా నాటాలి అన్నదాని మీద ఒక పుస్తకం రాయాలనుకుంటున్నాడు. పిల్లలకు చిన్నప్పటి నుంచే ప్రకృతి ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, చిన్నప్పటి నుంచే విత్తనాలు జల్లడంతో పాటు మొక్కలు నాటడం, పర్యావరణం పట్ల బాధ్యతగా మెలగడంలాంటివి చేస్తే ప్రస్తుత పర్యావరణానికి సంబంధించిన ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అతని అభిప్రాయం. ఈ సందేశాన్ని వీలైనంత ఎక్కువగా వ్యాప్తి చేయాలను కుంటున్నాడు. ఈరోజు కూడా "నేను ఎప్పటికీ ఆగను" అని అంటాడు. అతను మనందరితో ఒక సందేశాన్ని పంచుకోవాలను కుంటున్నాడు. "మనం ఏదైనా మంచి చేసి, చాలా కాలం పాటు ప్రతిరోజూ చిన్న చిన్న అడుగులు వేస్తే, ఏదో ఒక రోజు, మనం ప్రపంచాన్ని మరింత మెరుగ్గా చేసి, మంచిగా మార్చేదేదో, పెద్దది, ఖచ్చితంగా చేస్తాం ...." లక్ష్యాన్ని సాధించే దిశగా వేసే ప్రతీ చిన్న అడుగు, మన సంకల్ప శక్తిని బలపరుస్తుంది.

**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**


## రాయలసీమ కరువును ప్రతిబింబించే కన్నీటిపాట 'పెన్నేటిపాట' : జానమద్ది విజయభాస్కర్




**కడప పెన్ పవర్ అక్టోబర్ 21 :** రైతు జీవిత వ్యథలను, రాయలసీమ కరువును ప్రతిబింబించే కన్నీటిపాట విద్వాన్ విశ్వం రచించిన 'పెన్నేటిపాట'ని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో మంగళవారం ప్రసిద్ధకవి, సంపాదకులు విద్వాన్ విశ్వం 111వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జానమద్ది విజయభాస్కర్, పరిశోధన కేంద్రం సిబ్బంది కలసి విద్వాన్ విశ్వం చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళు లర్పించారు. జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ విద్వాన్ విశ్వం పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే రచన 'పెన్నేటిపాట' అని అన్నారు. ఈ కావ్యంలో ఆయన రాయలసీమ వాస్తవికతను చిత్రిస్తూ రాయలసీమ గత వైభవాన్ని రేఖామాత్రంగా పేర్కొని, ప్రస్తుతం ఇది వట్టి ఎడారి అని, పెన్నానది నీరులేక పీనుగుల పెన్నగా మారిందని ఆవేదనతో అన్నార న్నారు. ఆయన సంస్కృతభాషలో కూడా గొప్ప పండితుడని, కుమారసంభవం, మేఘసందేశం, కిరాతార్జునీయం, రఘువంశం వంటి సంస్కృత కావ్యాల్ని ఆంధ్రీకరించారని అన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా? చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయస్పృహ, అస్తిత్వస్పృహ అంతగా లేనిరోజుల్లో విశ్వం ప్రాంతీయస్పృహతో రచనలు చేశారని, పెన్నేటిపాట లాగానే ఆయన స్థానిక వీరుడ్కైన గూళపాళెం హంపన్న వృత్తాంతంతో 'ఒకనాడు' అనే కావ్యం రాశారని అన్నారు. ఆయన పత్రికా సంపాదకుడుగా కూడా ప్రసిద్ధుడని, మీజాన్, ప్రజాశక్తి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి వంటి పత్రికల్లో ఆయన పనిచేశారని అన్నారు.

# ప్రజ్ఞాశాలి



**కడప పెన్ పవర్ అక్టోబర్ 21 :** అనగనగా ఒక రాజు. అతని దగ్గర బాగా డబ్బుంది. దానికోసం కోసం ఒక శిల్పిని పిలిచి, రహస్య ధనాగారం ఏర్పాటు చేయించాడు. దానికున్న రహస్యద్వారం కూడా ఇతరులకు తెలియనివ్వలేదు. దీనిని నిర్మించిన శిల్పి మాత్రం తక్కువ వాడా? పిసినారి రాజుకు తగ్గవాడే! రాజుకు తెలియకుండా గోడకు అమర్చిన రాతి పలకల్లో ఇంకో రహస్య మార్గం ఏర్పాటు చేసి, పోయే ముందు కొడుకులిద్దరికీ దాని సంగతి చెప్పి కన్ను మూశాడు. డబ్బు కావలసినప్పుడు. వాళ్ళిద్దరూ, ఆ మార్గం వాడుకొనేవారు. అసలే పీనాసి రాజు. రోజూ డబ్బును తనివి తీరా చూసుకొనే గుణం ఉండడంవలన ధనం మాయం కావడం గమనించాడు. రాజు కత్తెర బోను ఏర్పాటు చేశాడు. ఎప్పటిలానే వచ్చిన ఇద్దరిలో ఒకడు దానిలో చిక్కుకున్నాడు. తనను గుర్తుపట్టే స్థితి రాకూడదని, అన్నచేత తన తల నరికించేసుకున్నాడు బోనులో ఇరుక్కున్నవాడు. తల ఇంటికి తీసుకెళ్ళాడు సోదరుడు. రాజు తెలివితక్కువ వాడా? ఈ పని ఇద్దరు చేశారని గ్రహించాడు. దొరికిన మొండెం కోటగుమ్మానికి వ్రేలాడ దీయించి, కాపలా వాళ్ళకి చెప్పాడు. అది చూసి ఎవరయినా తీసుకుపోదామని ప్రయత్నిస్తే పట్టుకోమని. తల్లిపోరు పడలేక, తల నరికిన వాడు, నేర్పుగా కాపలా వాళ్ళకి సారా పోసి, మత్తులో ముంచి, మొండెం దించుకొని ఇంటికి పట్టుకుపోయాడు. అతడు అసాధ్యుడని రాజుకు అర్థమైపోయింది. తన కూతురు అందాలరాశిని ఎరగా వేశాడీసారి. అతి దారుణమైన పని, నేర్పుతో కూడిన సాహస కార్యం చేసిన వాడినే ఆమె పెళ్ళాడబోతున్నట్లు ప్రకటించింది. తన వాళ్ళ తల నరికిన సంగతీ, మొండెం మాయం చేసిన సంగతీ చెప్పి పెళ్ళాడమన్నాడు బ్రతికి ఉన్న సోదరుడు. ఆమె అతన్ని గుర్తించి, కాపలా వాళ్ళకు పట్టివ్వబోయేలోగా గమ్మత్తుగా తప్పించుకున్నాడు. ఇలాటి అసాధ్యుడు అల్లుడయితే దిగులేదీ అనుకున్న రాజు, అసలు ఖజానా దొంగను శిక్షించే ప్రసక్తి లేదన్నాడు. అప్పుడు బైటపడ్డాడు సోదరుడు. నిన్ను ఇప్పుడు నరికేస్తే నీకు దిక్కెవరు? అడిగాడు రాజు. తమరు మారాజులు కనుక అడిగే దమ్ములు ఎవరికీ లేవు. కాని మీరు ఆడిన మాట తప్పితే, రేపు పరలోకంలో అల్లాకు జవాబు చెప్పుకోవలసి వస్తుంది. అన్నాడా చిన్నవాడు. తాజా ధైర్యానికి మెచ్చి, రాజు తన కూతుర్నిచ్చి పెళ్ళి చేశాడు. అంతే కాదు! అర్ధరాజ్యం కూడా కానుకగా ఇచ్చారు.

# గ్రామీణాభివృద్ధి పట్ల ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం

## – మంత్రి సత్య కుమార్ యాదవ్




ధర్మవరం, పెన్ పవర్ అక్టోబర్ 21 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ అవిశ్రాంత కృషి, నాయకత్వం ఫలితంగా ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం మండలంలో రూ. 6.10 కోట్ల వ్యయంతో 13 గ్రామీణ రహదారుల నిర్మాణానికి పరిపాలనా మంజూరు జారీ అయింది. ఇది గ్రామీణాభివృద్ధికి, ప్రజల సౌకర్యానికి దోహదపడే ముఖ్యమైన అడుగుగా పరిగణించబడుతోంది. సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించి, పంచాయతీరాజ్ శాఖ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఈ మంజూరు సాధ్యమైంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+టా%) కింద 100% నిధులతో ఈ పనులు చేపట్టబడుతున్నాయి. ఇది స్థానిక గ్రామాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే కాకుండా, ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుంది. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నేను నిరంతరం కృషి చేస్తున్నాను. గ్రామీణ రహదారులు ప్రజల జీవన విధానాన్ని మార్చే ముఖ్యమైన అంశం. పంచాయతీరాజ్ శాఖ, ఉప ముఖ్యమంత్రి గారి సహకారంతో ఈ మంజూరు సాధ్యమైంది. ఇది మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గంలోని పలు మండలాల్లో గ్రామీణ రహదారులు, విద్యుత్, తాగునీరు, ఆరోగ్యసేవలు వంటి రంగాల్లో గణనీయమైన అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. తాజా మంజూరు ద్వారా ధర్మవరం మండలంలోని గ్రామాల రవాణా సదుపాయాలు మరింత మెరుగుపడనున్నాయి.ా

**ఈ మంజూరు వివరాలు ఇలా ఉన్నాయి :** ధర్మవరం మండలం గ్రామ పంచాయతీలో 7 రహదారులు, మొత్తం రూ. 3.50 కోట్ల వ్యయంతో మంజూరు. ఇందులో – పోతునాగేపల్లి, కనంపల్లి, కత్తె కొట్టాల, వంటి ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం ఉంది. ప్రతి పని దాదాపు 0.80 కి.మీ. పొడవు, 50 లక్షల రూపాయల వ్యయంతో రూపుదిద్దుకోనుంది. మరో 6 రహదారులు, మొత్తం రూ. 2.60 కోట్ల వ్యయంతో మంజూరు. చింతలపల్లి, వసంతపురం వంటి గ్రామాల్లో ATP/DMM BT రోడ్లు చేపట్టబడుతున్నాయి. మొత్తం 13 పనులు, 5.60 కి.మీ. పొడవు, రూ. 6.10 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఈ పనులు ధర్మవరం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలు –

చింతలపల్లి, వసంతపురం మొదలైనవాటికి చెందినవి.

# అత్యాశ–ప్రాణ సంకటం





Happy Diwali from Daaji to the Universe



**కడప పెన్ పవర్ అక్టోబర్ 21 :** రామాపురం జమిందారు చాలా మంచివాడు. ప్రజలకు ఆయనంటే అభిమానం కూడా ఎక్కువే. ఆ ఊళ్ళో చంద్రయ్య అనే నోటి దురుసు మనిషి ఒకడు ఉన్నాడు. తాగాడంటే వాడు నోటికొచ్చింది వాగుతూ, అందరిని కూడగట్టుకొని గొప్పలు చెప్పుకొని ఆనందించేవాడు. మాటలు కోటలు దాటుతాయి. ఒకనాడు చంద్రయ్య "నాకేగనుక జమిందారుకి ఉన్నంత భూమి ఉంటే... చూస్కో... నాసామిరంగ... అదరగొట్టేస్తాను... ఒక్కొక్కరి కూలి రెట్టింపు చేస్తా..."నంటూ కల్లుపాక దగ్గర ఇష్టం వచ్చినట్లు మాట్లాడాడు. ఈ మాటలు జమిందారు గారికి తెలిశాయి. వెంటనే జమిందారు మర్నాడు ఉదయం చంద్రయ్యకు కబురు చేశాడు. "ఇదిగో చంద్రయ్యా! నీకు ఎంత భూమి కావాలో తీసుకో. ఇప్పుడు సూర్యోదయం కావస్తుంది. నీవు ఇక్కడినుండి ఎంత దూరం నడుస్తావో అంత భూమి నీకిస్తాను. అయితే ఒక షరతు సూర్యాస్తమయం వేళకు మళ్ళీ ఇక్కడకు రావాలి సుమా!" అని అన్నాడు. చంద్రయ్య సంతోషంతో 'సరేనని పరుగు లాంటి నడకతో బయలుదేరాడు. ఆకలిదప్పులు లేవు. ఆశ... అత్యాశతో ఎంత దూరం నడిస్తే అంత భూమి... తనదేనని నడుస్తున్నాడు. నడచినకొద్దీ సారవంతమైన భూములు కనబడుతున్నాయి. మధ్యాహ్నం అయ్యింది. మళ్ళీ తిరిగి వెళ్ళాలి. కాని అత్యాశ ముందుకే లాక్కుపోతుంది. మధ్యాహ్నం రెండు గంటలయ్యింది. వెనక్కు తిరుగుదాం అనుకున్నాడు. మనసు అంగీకరించలేదు. ఆ కనపడే పొలాలను చుట్టి వెళదాం అనుకున్నాడు. సాయంకాలం కావస్తుంది. మరికొద్ది దూరం నడిచి బాధతోనే వెనుకకు మరలాడు. నడుస్తున్నాడు. కాళ్ళు మారాం చేస్తున్నాయి, ఆయాసంగా ఉంది. ఆశ అధికారాన్ని చలాయించింది. ఎలాగో లేని ఓపిక తెచ్చుకొని పరిగెడుతున్నాడు. శరీరంలో ప్రతి అణువు ఎదురు తిరుగుతున్నది. పడమటి దిక్కున ఎర్రటి సూర్యబింబం సగం సముద్రంలోకి కుంగి పోయింది. చేరాల్సిన గమ్యం చాలా దూరం ఉంది. ప్రాణం బిగపట్టి పరిగెడుతున్నాడు. నరనరాలు కుంగి పోతున్నాయి. అడుగులు పడుతున్నాయో లేదో! గమనించే శక్తి కోల్పోయాడు. జమిందారు ఇంకా పది గజాల దూరంలో ఉన్నాడు. గ్రామ ప్రజలంతా ఆశ్చర్యంతో చూస్తున్నారు. సూర్యుడు అస్తమించాడు. ఒక్కసారిగా చంద్రయ్య నేలమీద బోర్లాపడ్డాడు. అంతే! మళ్ళీ లేవలేదు. ఆశ ఎంత పనినా చేయిస్తుంది. చివరకు చంద్రయ్య శవానికి ఆరడుగుల నేలే సరిపోయింది.

# దేశ సరిహద్దుల్లో, అంతర్గతంగా శాంతిభద్రతలు కాపాడడంలో పోలీస్ ల పాత్ర ప్రధానం

### ప్రజల రక్షణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు జోహార్లు : జిల్లా ప్రధాన న్యాయమూర్తి





**చిత్తూరు,పెన్ పవర్ అక్టోబర్ 21 :** దేశ సరిహద్దులు మరియు దేశ ప్రజల ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర ప్రధానమైనదని, దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన వారిని గుర్తుంచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక తెలిపారు. మంగళవారం చిత్తూరు వన్ టౌన్ సమీపన ఉన్న పోలీసు గ్రౌండ్ నందు నిర్వహించిన అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి అరుణ సారిక, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి తుషార్ డూడి, నగర మేయర్ ఆముద, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, చూడ చైర్మన్ కటారి హేమలత, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి అక్టోబర్ 21 న పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, దేశ సరిహద్దులు, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ సిబ్బందికి జోహార్లు తెలియజేసారు. దేశ రక్షణకు తమ బిడ్డలను పంపుతున్న తల్లిదండ్రులకు హృదయపూర్వక నమస్కారం తెలిపారు. పోలీస్ సిబ్బంది కఠినమైన పరిస్తితులలో తమ విధులను నిర్వహిస్తున్నారని, పోలీస్ లుగా మహిళలు రాణించడం విశేషమైన అంశం అన్నారు. మన అభివృద్ధి కోసం ప్రాణం త్యాగం చేసిన వారికి మనం ఎంతో రుణపడి ఉన్నాము. జిల్లా కలెక్టర్లు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం ఇప్పటి వరకు దాదాపు 35 వేల మంది పోలీస్ సిబ్బంది దేశ రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణ త్యాగం చేశారని, గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 191 మంది ప్రాణ త్యాగం చేశారన్నారు. దేశ రక్షణలో అసువులుబాసిన అమరవీరులకు నివాళులర్పించడం తోపాటు వారి కుటుంబాలకు నిరంతరం సహాయ సహకారాలు అందించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో మావోయిస్టు, ఎర్ర చందనం అక్రమ రవాణా, రౌడీయిజం, వర్గ పోరు, తో పాటు మహిళ, చిన్న పిల్లల రక్షణ లో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి నేరాలను అదుపుచేస్తారన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆపదలు లెక్క చేయకుండా ప్రజా సేవలో ముందుంటారన్నారు. ప్రజలకు అనునిత్యంరక్షణ కల్పిస్తూ ఎటువంటి విపత్తు వచ్చిన ముందుండేది పోలీసు దళాలు సేవలు అ సామాన్యం . వారి త్యాగాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం. జిల్లా ఎస్పి మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న దేశ సరిహద్దులో ఎత్తైన ప్రదేశాల్లో పహారా కాస్తూ వీరమరణం పొందిన 10 మంది సైనికుల ప్రాణ త్యాగాలకు ప్రతీకగా అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నారని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం అమరవీరుల సంస్మరణ దినోత్సవం దేశ వ్యాప్తంగా నిర్వహించుకుంటున్నామన్నారు. దేశ రక్షణలో అసువులుబాసిన వీరుల వీరోచిత పోరాటం అందరికీ స్ఫూర్తి దాయకమని, పోలీస్‌ల గుండెల్లో ధైర్య సాహసాలు నింపుతున్నాయన్నారు. జిల్లాలో ఎర్ర చందనం అక్రమ రవాణా కట్టడి, ఎన్నికల నిర్వహణ, మాదక ద్రవ్యాల కట్టడి, దొంగతనాలు అరికట్టడంలో పోలీస్ సిబ్బంది నిరంతరం కృషి చేశారన్నారు. అనంతరం భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించిన అతిథులు, పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన జిల్లా జడ్జి, జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు పాల్గొన్నారు, అనంతరం అతిధులచే విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ కుటుంబాల సభ్యులకు ప్రశంసా పత్రాలు, చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎస్సార్ రాజశేఖర్ రాజు, సంబద్ధత డీఎస్పీలు పాల్గొన్నారు.

# డేంజర్ బెల్స్ మోగిస్తున్న ఢిల్లీ నగరం

వాయు నాణ్యత క్షీణించి నివాసయోగ్యం కాని విశ్వనగరం

కాలుష్యపు కోరల్లో విశ్వనగరం ఢిల్లీ.

డా.ముచ్చుకోట . సురేష్ బాబు, అధ్యక్షులు, ప్రజా సైన్స్ వేదిక

9989988912



**అనంతపురం పెన్ పవర్ అక్టోబర్ 21 :** దేశ రాజధానిలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 దాటింది. ప్రపంచంలో నివాసయోగ్యం కాని నగరాలు ఏవైనా ఉన్నదా అంటే దానికి సమాధానం ఢిల్లీ అని చెప్పవచ్చు. తీవ్ర స్థాయిలో విషపూరిత పొగమంచు దేశ రాజధాని ఢిల్లీ మొత్తాన్ని కమ్మేసింది. దీంతో ఊపిరి పీల్చుకోవడానికి ఢిల్లీ తల్లడిల్లిపోతోంది. దేశ రాజధాని నగరం నరకంలా మారింది. ఢిల్లీలో వరుసగా మూడో రోజూ, వాయు కాలుష్యం అతి తీవ్రస్థాయిలోనే ఉంది. ఇవాళ వాయు నాణ్యత సూచీ 402కి చేరింది. జహంగీర్‌పురి ప్రాంతంలో ఈ సూచీ 506, సోనియా విహార్‌లో 462 కి పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మితిమీరిన కాలుష్యంతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దేశ రాజధాని నగరాన్ని నరకంగా మార్చేసిన వాయు కాలుష్యం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. కాలుష్య తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఢిల్లీలో పలు ఆంక్షలు అమలు చేస్తున్నారు. నిర్మాణ పనులపై ఆంక్షలు విధించారు. లైట్ కమర్షియల్ వాహనాలు, డీజిల్ ట్రక్కుల రాకపోకలను నిషేధించారు. భవన నిర్మాణ పనులను, కూల్చివేతలను నిషేధిస్తున్నట్లు ఢిల్లీ పర్యావరణ శాఖ ప్రకటించింది. కాలుష్యం కేవలం ఢిల్లీకే పరిమితం కావడం లేదు.రాజస్థాన్ హర్యానా ఉత్తరప్రదేశ్ గ్రేటర్ నోయిడా తదితర ప్రాంతాల్లోనూ వాయు నాణ్యత దిగజారింది. ఢిల్లీలో విష వాయువుల గాఢత ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితుల కంటే 50 రెట్లు ఎక్కువగా ఉండడంతో వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యం కారణంగా ఢిల్లీలో దగ్గు, జలుబు, గొంతు ఇన్ఫెక్షన్లు, కంటి దురదతో ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ సీజన్‌లో ఇలా కాలుష్య తీవ్రత పెరగడం ఇదే తొలిసారి. దీంతో ఢిల్లీ–ఎన్‌సీఆర్ ప్రాంతాన్ని అతి తీవ్ర కాలుష్య జోన్‌గా గుర్తించారు. రెండు వారాలపాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశముందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. గత దశాబ్ది కాలంగా ఇదే పరిస్థితి. ఢిల్లీ, యుపి, హర్యానా పంజాబ్ రాష్ట్రాలలో పంటలను తగులపెట్టడం వలన అలాగే పరిశ్రమల నుండి వెలువడుతున్న విష వాయువుల వల్ల విపరీతమైన దుస్థితి ఏర్పడింది. ఈ పాపం నాది కాదు అంటే నాది కాదని రాష్ట్రాలు ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ఢిల్లీలో ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వాయుకాలుష్యం సోమవారం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 402, అలాగే రెస్పిరబుల్ పార్టీకులెట్ మ్యాటర్ 380, నైట్రోజెన్ డయాక్సయిడ్ 32, సల్ఫర్ డయాక్సయిడ్ 13, ఓజోన్ 68, కార్బన్ మోనాక్సయిడ్ 21 గా ఉంది. గాలి నాణ్యత క్షీణిస్తున్న నేపథ్యంలో ప్రజలు ముఖ్యంగా వయోజనులు, పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. శ్వాసకోశ సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఢిల్లీ సహా పరిసర ప్రాంత ప్రజలు గడపదాటి బయటకు రావాలంటే మాస్కు ధరించక తప్పని పరిస్థితి నెలకొంది. కోరలు చాచిన వాయు కాలుష్యం ఈ దుస్థితిని తీసుకొచ్చింది. చలికాలం వచ్చిందంటే చాలు ఢిల్లీలో పీల్చే గాలి విషంగా మారుతుంది. రుతుపవనాల తిరోగమనం అనంతరం ఉత్తరాదిన ఏర్పడే ప్రత్యేక వాతావరణ పరిస్థితులు ఒక కారణమైతే మానవ తప్పిదాలు ఈ వాయు కాలుష్యం స్థాయిలను మరింత పెంచి పీల్చే గాలిని విషతుల్యం చేస్తున్నాయి. ఢిల్లీ నగరంలోని వాహన ఉద్గారాలు తోడు పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా రైతులు పంట వ్యర్థాలను కాల్చడం వల్ల ఏర్పడే పొగ శీతాకాలంలో సహజసిద్ధంగా ఏర్పడే పొగమంచులో కలిసిపోయి ఊపిరి పీల్చుకోలేని ఉక్కిరిబిక్కిరి పరిస్థితి సృష్టిస్తున్నాయి. భవన నిర్మాణ పనుల కారణంగా ఏర్పడే దుమ్ము, ధూళి అన్నీ కలగలిపి గాలి నాణ్యతను దారుణంగా దెబ్బతీస్తున్నాయి. పొల్యూషన్ మానిటరింగ్ మెకానిజం లేక, ప్రజలకు కాలుష్యం దుష్ప్రభావాలు తెలియక తీవ్ర సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న పారిశ్రామిక సాంకేతిక విధానాలు ప్రకృతి విధ్వంసానికి కారణాలు అవుతున్నాయి. ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్ డయాక్సైడ్, ఆర్గాన్ మరియు నీటి ఆవిరి సమతుల్యంగా ఉంటేనే వన్యప్రాణి మరియు వ్యవసాయానికి, మానవుని అభివృద్ధికి తోడ్పడుతుంది. వాయువులు, కణాలు మరియు జీవ అణువులతో సహా హానికరమైన లేదా అధిక పరిమాణంలో ఉన్న పదార్థాలను భూమి యొక్క వాతావరణంలోకి ప్రవేశపెట్టినప్పుడు వాయు కాలుష్యం సంభవిస్తుంది. ఇది మానవులకు వ్యాధులు, అలెర్జీలు మరియు మరణానికి కారణం కావచ్చుబీ ఇది జంతువులు మరియు ఆహార పంటలు వంటి ఇతర జీవులకు కూడా హాని కలిగించవచ్చు మరియు సహజమైన లేదా నిర్మించిన వాతావరణాన్ని దెబ్బతీస్తుంది. మానవ కార్యకలాపాలు మరియు సహజ ప్రక్రియలు రెండూ వాయు కాలుష్యాన్ని సృష్టించగలవు.

# రిజర్వేషన్ల అమలులో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు మహామోసం

### డీఎస్సీ –25 నియామకాల్లో రిజర్వేషన్ వర్గాలకు తూట్లు పొడిచిన కూటమి ప్రభుత్వం : రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జీవి ఉజ్వల్



అనంతపురం పెన్ పవర్ అక్టోబర్ 21 : రిజర్వేషన్లు ఉపయోగించుకుని ఉద్యోగాలు సంపాదించిన మనము మన తరాలకు రిజర్వేషన్లు దూరం అవుతే మనము మౌనంగా గా ఉండడం దారుణం డీఎస్సీ 2025 నియామకాలలో ఈ మధ్య తరచుగా వినబడిన మాట ఓపెన్ ఉద్యోగం సాధించే మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ బీసీ అభ్యర్థులకు రిజర్వేషన్ పోస్టులను కేటాయించారు అని. వీరు ఓపెన్ కాంపిటేషన్ లోకి వెళితే వారి వెనక ప్రతిభగల రిజర్వేషన్ అభ్యర్థికి ఉద్యోగం దక్కుతుందన్నది వారి ఆకాంక్ష. స్పోర్ట్స్ కోట మరియు వికలాంగుల కోటాలో సెలెక్ట్ అయిన ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులను వారి రిజర్వేషన్లలో చూపించి ఈ వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారు. కొన్ని సబ్జెక్టుల్లో బిసి అభ్యర్థుల కటాఫ్ కంటే జనరల్ కేటగిరి అభ్యర్థుల కటాకు తక్కువ మార్కులు ఉన్నాయని గమనించాలి ఉదాహరణ :–అనంతపురం జిల్లా

SGT (కన్నడ మీడియం)లో

BC-A cut off 73.77 Marks

రిజర్వేషన్ కటాఫ్ కంటే ఓపెన్ కాంపిటీషన్ కటాఫ్ తక్కువ ఉండటం విడ్డూరం.

ఇది భారత రాజ్యాంగానికి రూల్ ఆఫ్ రిజర్వేషన్ వ్యతిరేకం

ఓసి అభ్యర్థి కంటే రిజర్వేషన్ అభ్యర్థికి మార్కులు ఎక్కువ వచ్చిన లేక సమానంగా వచ్చిన ఓసి అభ్యర్థి ఓపెన్ కేటగిరిలో ఉంటాడు రిజర్వేషన్ అభ్యర్థి రిజర్వేషన్ లోకి ఎందుకు చూపించాలి అంటే పరోక్షంగా ఓసి వర్గాలకు 50% రిజర్వేషన్ ఇచ్చినట్లు కాదా ఈ విషయం ఈ వర్గాలు తీవ్రంగా ఆలోచించి అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు పోవాలని తెలియజేస్తున్నాం అందుకోసమే కొందరు ధర్నాలు చేస్తుంటే, మరికొందరు కోర్టులను ఆశ్రయించారు. ఈ విషయంలో ప్రభుత్వం నిద్ర నటిస్తుంటే, నా కులసంఘ సోదరులు మాత్రం పూర్తిగా నిద్రపోవడం చాలా బాధాకరం

నిజమేంటి?

నిజనిర్ధారణలో భాగంగా ప్రతి సెలక్షన్ మరియు మెరిట్ లిస్టును పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అందులో మచ్చుకు కొన్ని చదవండి.

పశ్చిమగోదావరి జిల్లా, స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ లోకల్ బాడీ స్కూల్స్ లలో మొత్తం 37 పోస్టులు ఉన్నాయి. ఇందులో జిల్లా స్థాయి 5వ ర్యాంకు సాధించిన ఎస్సీ గ్రూప్–2 అభ్యర్థి కి ఎస్సీ గ్రూప్–2 రిజర్వేషన్ పోస్ట్ నే కేటాయించారు. నెల్లూరు జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లోకల్ బాడీ స్కూళ్లలో 83 పోస్టులు ఉంటే జిల్లా స్థాయి 9 ర్యాంకు సాధించిన BC-B nuó„«]œ¿ì %BC-B% రిజర్వేషన్ పోస్ట్ నే కేటాయించారు.

తూర్పుగోదావరి జిల్లా స్కూల్ అసిస్టెంట్ బయాలజీ లోకల్ బాడీ స్కూళ్లలో 95 పోస్టులు ఉంటే జిల్లా స్థాయి 12వ ర్యాంకు సాధించిన ఎస్సీ గ్రూప్–3 అభ్యర్థికి ఎస్సి గ్రూప్–3 రిజర్వేషన్ పోస్ట్ ని కేటాయించారు. అనంతపురం జిల్లా %ూ+ు% కన్నడ మీడియంలో ఏడు పోస్టులుంటే జిల్లా 1%ర% ర్యాంక్ సాధించిన %దీజ–ూ% అభ్యర్థికి %దీజ–ూ% కేటగిరి పోస్ట్ ని కేటాయించారు. అనంతపురం జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లోకల్ బాడీ స్కూల్ లో 99 పోస్టులు ఉంటే జిల్లా 31వ ర్యాంకు సాధించిన %ూు% అభ్యర్థికి %ూు% కేటగిరి పోస్ట్ ని కేటాయించారు.

ఇవి కొన్ని మాత్రమే ప్రతి సెలక్షన్ లిస్ట్ పరిశీలిస్తే అన్నిట్లోనూ ఇదే తంతు. ఎస్సీ, ఎస్టీ, బీసీలలో ఎవరైనా టాపర్ గా ఉన్నారంటే వారందరూ రిజర్వేషన్ పోస్ట్ ని ఆక్రమించి ఉన్నారు. పై ఉదాహరణలు చూస్తుంటేనే రిజర్వేషన్ల అపహాస్యం ఎలా జరుగుతుందో అర్థమవుతుంది. రిజర్వేషన్లు ఊరికే వచ్చాయా! శతాబ్దాలుగా దేశంలో అంటరానితనం, అస్పృశ్యత అనుభవించిన కారణంగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషితో స్వాతంత్ర్య భారత ప్రభుత్వం రాజ్యాంగం ద్వారా దళిత, గిరిజనులకు మరియు వెనుకబడిన వర్గాలకు అందించిన వెసులుబాటే రిజర్వేషన్లు. ఈ వెసులుబాటును కూడా సక్రమంగా అందించకుండా అధికారగణం అతి తెలివితో చేసిన కుట్రలా కనిపిస్తుంది ప్రస్తుత రిజర్వేషన్ అమలు విధానం. అమలులో ఉన్న లొసుగులేంటి? సాధారణంగా పోస్టుల భర్తీలో ఉపయోగించే సూత్రం ఏమిటంటే, ఓపెన్ కాంపిటీషన్ పోస్టులు నింపిన తర్వాతే రిజర్వేషన్ పోస్టులు నింపాలి, రాజ్యాంగం చెప్పినా, సుప్రీంకోర్టు చెప్పిన ఇదే చెబుతుంది. అయితే ఇక్కడే ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అత్యంత తెలివితో చేసిన ఒక వ్యవహారం కనిపిస్తుంది. అదేంటంటే 1975 రాష్ట్రపతి ఉత్తర్వులలో లోకల్, నాన్ లోకల్ పోస్టులకు 20% ఓపెన్ (లోకల్ ం నాన్ లోకల్ ), 80% (ఓన్లీ లోకల్ )గా కేటాయింపులు జరపాలని ఉన్నది. దీని ఆధారంగా పోస్టులను 20 శాతం పోస్టులు గాను 80 శాతం పోస్టులుగాను విభజించి, 20 శాతం పోస్టులు నింపడానికి పై సూత్రాన్ని అలాగే 80 శాతం నింపడానికి పై సూత్రాన్ని విడివిడిగా అమలు చేస్తుంది.

# ఆకట్టుకుంటున్న నవీన్ పోలిశెట్టి 'అనగనగా ఒక రాజు' దీపావళి ప్రత్యేక ప్రోమో

## సంక్రాంతికి వినోదాల విందుని హామీ ఇస్తున్న ప్రోమో

## త్వరలో 'అనగనగా ఒక రాజు' మొదటి గీతం విడుదల

**హైదరాబాద్ పెన్ పవర్:** తనదైన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుండి దీపావళి ప్రత్యేక ప్రోమో విడుదలైంది. నవ్వుల టపాసులను తలపిస్తున్న ఈ ప్రోమో, సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 2026 సంక్రాంతికి ప్రేక్షకులకు నవ్వులతో నిండిన అసలైన పండుగకు హామీ ఇచ్చేలా ఈ ప్రోమో ఉంది.
నవీన్ యొక్క అద్భుతమైన హాస్య చతురత, అప్రయత్నమైన ఆకర్షణ ప్రతి ఫ్రేమ్ లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు కట్టిపడేసింది. ఈ దీపావళి ప్రోమో వినోదాల విందులా ఉంది. నవీన్ పొలిశెట్టి శైలి హాస్యాన్ని ప్రేక్షకులు ఎందుకు అంతలా ఇష్టపడతారో ఈ ప్రోమో మరోసారి గుర్తుచేసింది. రెండు నిమిషాల ఇరవై ఎనిమిది సెకన్ల నిడివితో రూపొందిన ఈ దీపావళి ప్రోమో, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అతి కొద్దిమంది మాత్రమే నిమిషంలో ఇంతటి వినోదాన్ని పంచగలరు. అభిమానులు దీనిని "ఒక నవ్వుల అల్లరి", "వినోదాల విందు", "అసలైన పండుగ సినిమా" అని పిలుస్తున్నారు. హాస్యం, తాజాదనంతో నిండి, ప్రేక్షకులను మెప్పించే కథలను ఎంచుకోవడంలో నవీన్ మరోసారి తన నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు.ప్రేక్షకుల ఉత్సాహాన్ని మరింత పెంచుతూ.. ఈ భారీ అంచనాలున్న చిత్రం నుండి మొదటి గీతం త్వరలో విడుదల కానుంది.శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. నవీన్ పోలిశెట్టితో కలిసి ఆమె సరికొత్త వినోదాన్ని పంచనున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి, జె యువరాజ్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న 'అనగనగా ఒక రాజు'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన దీపావళి ప్రోమో, ఆ అంచనాలను రెట్టింపు చేసింది. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్లలో ఒకటిగా 'అనగనగ ఒక రాజు' చిత్రాన్ని నిలిపింది.సరదాల పండుగ మొదలవుతుంది. దీపావళి ప్రోమో ఆకట్టుకుంది. మొదటి గీతం రాబోతుంది. 'అనగనగా ఒక రాజు' ఈ సంక్రాంతిని గుర్తుండిపోయేలా చేయడానికి సిద్ధమవుతోంది.చిత్రం: అనగనగా ఒక రాజుతారాగణం: నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి

# ఎమ్మెల్యేను బెదిరించి కోటి రూపాయలు

**గుంటూరు, అక్టోబరు 21, పెన్ పవర్:** దేశవ్యాప్తంగా రోజురోజుకూ డిజిటల్ అరెస్టు మోసాలు పెరిగిపోతున్నాయి. సామాన్యులనే కాదు.. ప్రజాప్రతినిధులను కూడా కేటుగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా.. ఏపీలోని ఓ ఎమ్మెల్యేను బెదిరించి అతని నుంచి కేటుగాళ్లు కోటి రూపాయలు కొట్టేశారు. అసలు విషయం తెలుసుకున్న సదరు ఎమ్మెల్యే.. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలోకిదిగి విచారణ చేస్తున్నారు.ఏపీకి చెందిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హైదరాబాద్లోని బంజారాహిల్స్లోని నివాసంలో ఉండగా.. ఈ నెల 10వ తేదీన ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాను ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారి గౌరవ్ శుక్లాగా పరిచయం చేసుకున్నాడు. ఎమ్మెల్యే బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన వివరాలపై ప్రశ్నించాడు. ఆ తరువాత కొద్దిసేపటికి మరో నెంబర్ నుంచి వీడియో కాల్ వచ్చింది. యూనిఫాంలో ఉన్న ఆ వ్యక్తి ముంబై సైబర్ క్రైమ్ బ్రాంచ్ అధికారి విక్రమ్గా పరిచయం చేసుకున్నాడు.ఉగ్రవాదుల బ్యాంకు లావాదేవీల కేసులో మీకు ప్రమేయం ఉంది.. మనీ లాండరింగ్ జరిగిందని పేర్కొంటూ.. ఒక ఉగ్రవాది ఖాతా నుంచి రూ.3కోట్లు మీ బ్యాంక్ ఖాతాకు బదిలీ అయ్యాయంటూ నకిలీ పత్రాలు, అరెస్టు వారెంట్లు చూపించి బెదిరించాడు. అంతేకాదు.. మీ బ్యాంక్ అకౌంట్లు పరిశీలించాలి.. అందుకు సహకరించాలి.. ఏ క్షణమైనా అరెస్టు చేస్తామంటూ భయపెట్టాడు. ఈ క్రమంలో పలు దఫాలుగా ఎమ్మెల్యే నుంచి రూ.1.07కోట్లు తమ ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు.మళ్లీ కొద్దిగంటల తరువాత మరో రూ.60లక్షలు ఇవ్వాలి అంటూ డిమాండ్ చేశాడు. దీంతో మోసపోయినట్లుగా గుర్తించిన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్.. వెంటనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ లో జరిగిన విషయాన్ని వివరించి ఫిర్యాదు చేశారు.రంగంలోకి దిగిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు విచారణ చేస్తున్నారు. హరియాణా, ఉత్తరప్రదేశ్ సైబర్ గ్యాంగ్ చేతివాటంగా పోలీసులు గుర్తించారు. సైబర్ కేటుగాళ్లకు బ్యాంకు ఖాతాలు ఇచ్చిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ముగ్గురు అనుమానితులను పోలీసులు అరెస్టు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

# స్టేట్స్ లో ట్వీట్స్ వార్...

**విశాఖపట్టణం, అక్టోబరు 21, పెన్ పవర్:** స్టేట్స్ అండ్ ట్వీట్స్ వార్ నడుస్తూనే ఉంది. ఏపీ, కర్ణాటక మినిస్టర్స్ మధ్య ఇన్వెస్ట్మెంట్స్పే డైలాగ్ వార్ కొనసాగుతోంది. బెంగళూరులో రోడ్లు బాలేవు..సౌకర్యాలు కల్పించడం లేదని కంపెనీల సీఈవోలు పెట్టిన పోస్టులతో వివాదం మొదలై..లోకేశ్ రెస్పాండ్తో హాట్ టాపిక్ అయింది. ఇప్పుడు మరోసారి గూగుల్ డేటా సెంటర్పై కర్ణాటక ఐటీ మినిస్టర్ చేసిన ట్వీట్కు లోకేశ్ అదే స్థాయిలో రియాక్ట్ కావడం ఆసక్తికరంగా మారింది. కర్ణాటక మంత్రులు%ొ%ఏపీ ఐటీ మినిస్టర్ లోకేశ్ మధ్య ట్వీట్ వార్ ఇంట్రెస్టింగ్గా మారింది. బెంగళూరులో పరిశ్రమలను రన్ చేయలేకపోతున్నామని..అక్కడి నుంచి వెళ్లిపోతామంటూ పలువురు ఇండస్ట్రియలిస్టులు స్టేట్మెంట్లు ఇవ్వడం ఆ మధ్య చర్చకు దారితీసింది. ఇదే అదునుగా..ఏపీకి వచ్చేయండి..మీకు రెడ్ కార్పెట్ వెల్కమ్ అంటూ లోకేశ్ చేసిన ట్వీట్స్ ఆసక్తికరంగా మారాయి. బెంగళూరులో రోడ్లు, ఇతర సౌకర్యాలు, వసతులపై ఏరో స్పేస్ పార్క్, బ్లాక్ బక్ అనే పరిశ్రమ అసంతృప్తిపై గతంలోనే లోకేశ్ రియాక్ట్ అయ్యారు.ఏరో స్పేస్ పార్క్ను అనంతపురంకు..బ్లాక్ బక్ పరిశ్రమలను విశాఖపట్నానికి తరలించాలని కోరారు. దీంతో కర్ణాటక రాజకీయాల్లో కాక రేగింది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే పరిశ్రమలు ఏపీకి తరలిపోతున్నాయని అక్కడి విపక్షాలు సిద్దరామయ్య సర్కార్పై అటాక్ స్టార్ట్ చేయడంతో..15 రోజుల క్రితం పెద్ద రచ్చే అయింది. అప్పటినుంచే ఏపీ, కర్ణాటక మంత్రుల మధ్య ట్వీట్ వార్ మొదలై..ఈ మధ్య కాస్త చల్లబడిందిఇప్పుడు గూగుల్ డేటా సెంటర్పై కర్ణాటక ఐటీ మినిస్టర్ ప్రియాంక్ ఖర్గే చేసిన కామెంట్స్ చర్చకు దారి తీస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం అడ్డగోలుగా రాయితీలు ఇచ్చి గూగుల్ డేటా సెంటర్ను ఏపీకి తెచ్చుకుందన్నారాయన. అన్ని రాయితీలు ఇస్తే ఏ రాష్ట్రం అయినా పెట్టుబడులు తెచ్చుకోవచ్చన్నారు. అంతేకాదు ఏపీ అప్పులు ఇప్పుడు దాదాపు రూ.10 లక్షల కోట్లకు పెరిగాయని, కేవలం ఒక సంవత్సరంలోనే రూ.లక్షా 61 వేల కోట్లకుపైగా అప్పులు తీసుకున్నారని కూడా ప్రియాంక్ ఖర్గే ట్వీట్ చేశారు.ఆంధ్రా ఫుడ్ స్పైసీగా ఉంటుందని..ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో కాస్తంత ఘాటు ఉన్నా.. దాన్ని ఆస్వాదిస్తారు. కానీ పోషకాహార నిపుణులు ఆహారంలో సమతుల్యత ఉండాలని సిఫార్సు చేస్తున్నారు. అలాగే ఆర్థికవేత్తలు కూడా బ్యాలెన్స్డ్ బడ్జెట్ను మెయింటేన్ చేయాలని చెబుతున్నారంటూ ప్రియాంక్ ఖర్గే తన ట్వీట్లో చెప్పుకొచ్చారు. ఏపీ ఐటీ మంత్రి లోకేశ్..ప్రియాంక్ ఖర్గేకు కౌంటర్ ఇచ్చారు. ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రావడంపై పొరుగు రాష్ట్రాల్లో అలజడి మొదలైందన్నారు. ఆంధ్రా ఆహారం కారంగా ఉంటుందని అంటున్నారని, తమ పెట్టుబడులు కూడా అలాగే అనిపిస్తున్నాయని చురకలు అంటించారు. పొరుగువారికి ఇప్పటికే ఆంధ్రా కారం ఘాటు సెగ తగులుతుందని లోకేశ్ ఇచ్చి పడేశారు.ఈ ట్వీట్ వార్ లో ఏపీ ఐటీ మినిస్టర్ చుట్టూ చర్చ జరుగుతోంది. ఏపీకి ఇన్వెస్ట్మెంట్స్ తేవడంలో లోకేశ్ కీరోల్ ప్లే చేస్తున్నట్లుగా ఆయనకు హైప్ క్రియేట్ అవుతోంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇద్దరిలో ఎవరూ కూడా కర్ణాటక మంత్రుల ట్వీట్స్పై రియాక్ట్ కావడం లేదు. ప్రియాంక్ ఖర్గే అయినా..డీకే శివకుమార్ వ్యాఖ్యలు చేసినా..లోకేశే వారికి కౌంటర్ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ ఐటీ మినిస్టర్గా లోకేశ్ పెట్టుబడులు తెస్తుంటే..కర్ణాటక మంత్రులు అడ్డుకుంటున్నారని..జనాల్లో చర్చ జరుగుతోంది.గూగుల్ డేటా సెంటర్ అగ్రిమెంట్ నుంచి..ఇటు ఏపీలో విపక్ష వైసీపీ విమర్శల దాక..అటు కర్ణాటక మంత్రుల ట్వీట్స్తో లోకేశ్ సెంట్రిక్గా డిస్కషన్ నడుస్తోంది. అటు ఐటీ ఫీల్డ్లోనూ..ఇటు ఏపీ పబ్లిక్లోనూ..నేషనల్ మీడియాలోనూ లోకేశ్ ట్వీట్స్పై డిస్కషన్ నడుస్తోంది. గూగుల్ డేటా సెంటర్ రాక సందర్భంగా ఎంతగా ప్రచారం చేసుకోవాలో అంతకంటే ఎక్కువే మైలేజ్ పొందే ప్రయత్నం చేస్తోంది కూటమి. పైగా బెంగళూరులో రోడ్లు, సౌకర్యాలు, వసతుల సరిగ్గా లేవని కంపెనీల సీఈవోలు చేస్తున్న ట్వీట్లను లోకేశ్ ప్లస్ పాయింట్గా మార్చుకోవడంతో..ఓవరాల్ ఎపిసోడ్లో ఏపీ ఐటీ మినిస్టర్ లోకేశ్ హైలెట్ అవుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. కర్ణాటక మంత్రులు, ఏపీ మినిస్టర్ లోకేశ్ మధ్య ట్వీట్ వార్కు ఎండ్ కార్డ్ పడేదెప్పుడో చూడాలి.

# పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం

**విజయవాడ, అక్టోబరు 21, పెన్ పవర్:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం ఉందంటున్నారు. పవన్ కల్యాణ్ పదే పదే పదిహేనేళ్ల పాటు కూటమి కలసి ఉంటుందని చెబుతూ వస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి పవన్ కల్యాణ్ పెట్టే షరతులు కూడా మారతాయంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే పవన్ కల్యాణ్ గౌరవంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను ఇబ్బందిపెట్టే విధంగా మాట్లాడినా మిత్రధర్మం కోసం పవన్ కల్యాణ్ సహిస్తూ కూటమి విచ్ఛిన్నం కాకపోవడానికి తానే కారణమని గట్టిగా చెప్పదలచుకున్నారు. ఇప్పటి వరకూ మిత్రపక్షాల్లో ఉన్న టీడీపీ నేతలు మాత్రమే జనసేన పై కొంత నోరు జారారుఅదేసమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం చాలా వరకూ సంయమనం పాటిస్తూ వస్తున్నారు. అందుకు దూరాలోచన కారణమన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. మొన్నటి ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించిన ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టగలిగారు. కీలకమైన పంచాయతీరాజ్, అటవీ, పర్యావరణ శాఖ వంటివాటిని ఏరికోరి తీసుకున్నారు. అంతేకాదు కొన్ని విషయాల్లో ప్రభుత్వ నిర్ణయాలను కూడా మంత్రి మండలి సమావేశాల్లో ప్రశ్నిస్తున్నారు. గతంలో అమరావతి రాజధాని రైతుల నుంచి అదనపు భూముల విషయంలో అభ్యంతరాలు తెలపడంతో పాటు ఇటీవల లూలూ సంస్థ పెట్టిన షరతులను కూడా ప్రశ్నించి తాను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తానని సిగ్నల్స్ అధికార టీడీపీకి ఇవ్వగలిగారు.మరోవైపు 2024 ఎన్నికల వరకూ ఆయన ఎమ్మెల్యేగా కూడా ఎన్నిక కాలేదు. దీంతో అనుభవం లేకపోవడంతో సీట్ల పంపకంలో గాని, చివరకు మంత్రి పదవుల విషయంలోగాని ఒకింత రాజీ పడ్డారు. తాను తక్కువ సంఖ్యలో సీట్లు తీసుకున్నానని ఆయనకు తెలుసు. జనసైనికులకే కాదు తన అభిమానులకు కూడా అది నచ్చదని తెలిసినా చంద్రబాబు అనుభవానికి పెద్దపీట వేయాలని సహకరించారు. ఇకపై అలా ఉండదంటున్నారు. ఎందుకంటే ఉప ముఖ్యమంత్రిగా ఎటూ వచ్చే ఎన్నికల నాటికి ఐదేళ్ల అనుభవం ఉంటుంది. అందుకే వచ్చే ఎన్నికల్లో షరతులు ఉంటాయన్నది జనసైనికుల నుంచి వినిపిస్తున్నమాట. అలాగే సీట్ల విషయంలోనూ రాజీ ఉండదన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచి వ్యక్తమవుతుంది. తనకు కూటమి కలసి ఉండటం ఎంత అవసరమో టీడీపీకి అంతకంటే ఎక్కువ అవసరం కావడంతో ఈరోజు షరతులు వర్తిస్తాయని జనసైనికులు బాహాటంగానే చెబుతున్నారు.

# యాక్టివ్ అయిన కేడర్

**విజయవాడ, అక్టోబరు 21, పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ పార్టీకి కేవలం పదహారు నెలల్లోనూ ఆంధ్రప్రదేశ్ లో కొంత ఊపు కనిపిస్తుందని ఆ పార్టీ నేతలు అంచనా వేసుకుంటున్నారు. అందుకే ఇన్నాళ్లూ బయటకు రాని వారు కూడా ఇప్పుడు వైసీపీకి వచ్చే క్రేజ్ ను చూసి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. ఇప్పటి వరకూ వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారం వస్తుందో రాదో అన్న అనుమానంతో ఇంటి గడప దాటని నేతలు కూడా నేడు బయటకు వచ్చి అధికార పార్టీ పై విమర్శలు చేస్తున్నారు. జనం నాడి కొంత తెలియడంతో వారి మనసులు కూడా మారాయంటున్నారు. వైసీపీ అధికారం కోల్పోయిన పదిహేను నెలల నుంచి కనిపించని నేతలు నేడు బయటకు రావడంతో పాటు వైసీపీ ఇచ్చిన కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నారు.అదే సమయంలో మీడియా సమావేశాలు కూడా పెట్టి అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ గుడివాడ అమర్ నాథ్, పేర్ని నాని, జోగి రమేష్, ఆర్కే రోజా, విడదల రజనీ, బొత్స సత్యనారాయణ వంటి నేతలు మాత్రమే మీడియాలో అధికార పార్టీపై విమర్శలు చేయడానికి ముందుండే వారు. కానీ దూరంగా ఉండే ధర్మాన ప్రసాదరావు వంటి నేతలు కూడా బయటకు వస్తున్నారంటే పార్టీకి కొంత హైప్ కనపడుతుందన్న భావన నేతల్లో వ్యక్తమవుతుంది. కేవలం పదహారు నెలల్లోనే వైసీపీ నేతలు ఇంత యాక్టివ్ అయితే రానున్న కాలంలో మరింతగా బయటకు వచ్చి ప్రజల్లోకి వెళతారన్న అంచనాలో కేంద్ర పార్టీ కార్యాలయం కూడా ఉందన్నది వాస్తవం.ముఖ్యంగా జగన్ పర్యటనలకు జనం నుంచి మంచి స్పందన రావడంతో పాటు క్యాడర్ కూడా భయం లేకుండా వచ్చి పాల్గొనడంతో ఈ మార్పునకు కారణమని అంటున్నారు. అనేక అంశాలు వైసీపీకి ప్లస్ గా మారాయన్న లెక్కలు వేసుకుంటున్నారు. ప్రధానంగా గుంటూరు మిర్చి రైతులు, పొదిలి పొగాకు రైతులు, బంగారుపాళ్యంలో చిత్తూరు మామిడి రైతుల కోసం వెళ్లిన పర్యటనతో పాటు పల్నాడు పర్యటన, తాజాగా ఉత్తరాంధ్ర పర్యటన కూడా సక్సెస్ కావడంతో ఒక్కొక్కరుగా నేతలు బయటకు వస్తున్నారు. దీంతో పాటు మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ అంశంతో పాటు కల్తీ మద్యం ఘటన కూడా తమకు అనుకూలంగా మారుతుందని అంచనా వేసుకుని మరీ నేతలు బయటకు వస్తున్నారని వైసీపీ కీలక నేత ఒకరు చెప్పారు. మొత్తం మీద రానున్న రోజుల్లో వైసీపీ నేతలు ఇక జనం బాట పట్టే అవకాశాలు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# పీడీఎస్ బియ్యం కనిపెట్టేలా మొబైల్ టెస్టింగ్ కిట్స్

**కాకినాడ, అక్టోబరు 21,పెన్ పవర్:** పీడీఎస్ బియ్యం మాఫియా అనగానే కాకినాడ పేరు ఠక్కున గుర్తుకు వస్తుంది.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అంతటిస్థాయి వివాదం కాకినాడ చుట్టూ ముసురుకుంది.. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ పద్ధతిలో సేకరించిన పేదల బియ్యాన్ని చివరకు కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలించి అక్రమ సొమ్మును ఆర్జిస్తున్నారన్న ఆరోపణలపై ఎన్నికలకు ముందు నుంచి పెద్ద దుమారమే రేగింది.. ఈనేపథ్యంలోనే ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీడీఎస్ బియ్యం మాఫియా అంతుచూస్తామని కూడా వాగ్దానాలు చేశారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఆదిశగా చర్యలు ప్రారంభించారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ కాకినాడ పర్యటకు వచ్చి నేరుగా పోర్టుకు వెళ్లారు.. అక్కడ అక్రమంగా ఎగుమతి అవుతున్న పీడీఎస్ బియ్యం ను టన్నుల కొద్దీ గుర్తించి సీజ్ చేయించారు.. ఆతరువాత ఏపీ సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కూడా మరో రెండు సార్లు కాకినాడ పోర్టులో విస్తృతంగా తనిఖీలుచేసి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం సీజ్ చేయించారు.. కానీ చాలా వరకు అవి పీడీఎస్ బియ్యం అని నిరూపించలేని పరిస్థితి తెలెత్తింది.. ఇదిలా ఉంటే కాకినాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెక్ పోస్టులకు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు ప్రత్యేక విధివిధానాలు రూపొందించినప్పటికీ అవికూడా అనుకున్న స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి.. కానీ యధారాజా తథా ప్రజా అన్న చందంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అనే నియంత్రణ కాలేని పరిస్థితి కనిపిస్తోంది..గత ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా జరిగిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా నియంత్రణ కాలేని పరిస్తితి కనిపిస్తోంది.. రేషన్ మాఫియాలో చాలా మంది పెద్దల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి..ముఖ్యంగా తీర ప్రాంతాల్లో రేషన్ మాఫియా రెచ్చిపోతుందని, దీనికి అడ్డుకట్ట



వేయాలంటే చాలా ఇబ్బందులు తప్పడం లేదని అధికారులు సైతం చేతులెత్తేసిన పరిస్తితి కనిపించింది.. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి రేషన్ మాఫియాని కట్టడి చేసేందుకు మంచి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నట్లయ్యింది.. రేషన్ బియ్యం పట్టుకున్నా, అవి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం అని అనుమానాలున్నా పీడీఎస్ బియ్యం అని రూడీ చేయడానికి టెస్ట్ చేయడానికి ల్యాబ్ కి పంపి వారం రోజులు వెయిట్ చేయాల్సి వచ్చేది. తాజాగా ప్రభుత్వం ఒక మొబైల్ కిట్ను రూపకల్పన చేయించి పంపిణీకు సిద్ధం చేసింది. మొబైల్ కిట్ లో ఉండే కెమికల్ బాటిల్స్ రేషన్ బియ్యం లో వేసినప్పుడు పోషక విలువల కోసం రేషన్ బియ్యంలో కలుపుతున్న పోర్టిఫైడ్ రైస్ ఎరుపు రంగులోకి మారతాయి. వెంటనే అది అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం అని అర్థం క్లియర్కట్గా అర్థం అవుతుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 700 కిట్లు, 33 మంది అదనపు సిబ్బందిని విశాఖపట్నం లో 3 చెక్ పోస్ట్ ల దగ్గర నియమించారు. అలాగే కాకినాడ లో కూడా సుమారు 700 కిట్లు అదనపు సిబ్బందిని నియమించినట్లు తెలుస్తోంది.. దీంతో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను చాలా సులభంగా గుర్తించి కట్టడి చేయడానికి వీలుంటుందని అధికారులు చెబుతున్నారు. పీడీఎస్ బియ్యంలో పోషక విలువలు పెంచేవిధంగా ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా రేషన్ బియ్యంలో ఫోర్టిఫైడ్ బియ్యం కలపడం ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రక్తహీనత, పోషకాహార లోపం సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రక్రియను ప్రారంభించింది. వీటివల్ల ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 లాంటిముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి.. ఈ ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ప్రతీ క్వింటాల్ సాధారణ బియ్యానికి ఒక కిలో ఫోర్టిఫైడ్ రైస్ కర్నల్స్ కలుపుతున్నారు. 100 కిలోల బియ్యంలో అంటే ఒక శాతం వంతు ఫోర్టిఫైడ్ బియ్యం ఉంటుంది.. ఇప్పుడు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో పట్టించేందుకు ఈ ఫోర్టిఫైడ్ రైస్ ఉపయోగ పడుతున్నాయి..

# యానాం బీచ్ లో సంక్రాంతి సంబురాలు

**కాకినాడ, అక్టోబరు 21, పెన్ పవర్:** సువిశాల సాగరతీరం.. తెలుపు వర్ణంలో ఆకట్టుకునే తీరంలోని ఇసుక తిన్నెలు.. కాసేపు తీరంలో గడిపితే మనసుకు, తనవుకు తాకుతూ అవధులు లేని ఉత్సాహాన్ని ఇచ్చే పిల్లతిమ్మెరలు.. అల్లంత దూరంలోనే పచ్చని తివాచీ నిలబెట్టిన చందంగా కనిపించే సరుగుడు తోటలు.. బీచ్ కు వెళ్లే ముందే రా రమ్మని ఆహ్వానం పలికే ఉప్పుటేరుల్లో బోట్ షికార్లు.. ఇక నోరూరించే ఘుమఘుమల పసందైన గోదావరి వంటకాలు.. ఇక సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింభించేలా ప్రత్యేక కార్యక్రమాలు.. జాతీయ స్థాయిలో క్రీడా పోటీలు.. రాత్రి అయితే చాలు వినోద కార్యక్రమాలు.. ఇలా ఒక్కటేమిటి.. అన్ని హంగులతోనూ ఈ సారి సంక్రాంతి పండుగను అదిరిపోయే స్థాయిలో ప్లాన్చేస్తున్నారు. ఎక్కడ అనుకుంటున్నారా.. అదేనండీ ఆంధ్రా గోవా.. అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని ఉప్పలగుప్తం మండలం సూరసాన యానాం బీచ్లో కళ్లు మిరుమిట్లు గొలిపేలా సంక్రాంతి పండుగ సంబంరం బీచ్ ఫెస్టివల్గా ప్లాన్ చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు ఇంకా మూడు నెలల సమయం ఉంది. అయినా ముందస్తుగానే అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్కుమార్ సారథ్యంలో పక్కాగా మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధులు విడుదల చేయడంతోపాటు చమురు, సహజ వాయు సంస్థల సీఎస్సార్ నిధుల ద్వారా పక్కా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా యానాం బీచ్ లో అధికారులు పర్యటించి ప్రణాళిక సిద్ధం చేశారు. సంక్రాంతి పండుగ మూడు రోజులు ఇక్కడికి స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో తరలివచ్చే అవకాశాలు ఉండడం వల్ల రోడ్లు అభివృద్ధి, పర్యాటకులు ఉండేందుకు రిసార్ట్సులు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, భద్రత, రవాణా సదుపాయం ఇలా అనేక అంశాలపై పరిశీలించి ముందస్తు ఏర్పాట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. యానాం బీచ్ వరకు నేరుగా భారీ వాహనాలు సైతం వెళ్లేలా పక్కా సీసీ రోడ్లు నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యాయి. బీచ్ ఫెస్టివల్కు వచ్చే క్రౌడ్ ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో గతేడాది అనుభవాలను దృష్టిలో పెట్టకుని ఇన్ రోడ్.. ఔట్ రోడ్డు లెక్కన రెండు విశాలమైన సీసీ రోడ్లు నిర్మాణాలు చేపట్టారు. ట్రాఫిక్కు ఎటువంటి అవాంతరాలు కలుగకుండా ఈ ఏర్పాట్లు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటలకులకు హాస్పిటాలిటీ సదుపాయం, ఇతర సదుపాయాలతోపాటు మూడు నెలల వ్యవధిలో నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు..గతేడాది జాతీయ స్థాయి మహిళా బీచ్ వాలీబాల్ పోటీలు భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ ఏడాది కూడా అంతకంటే భారీ స్థాయిలో సంక్రాంతి పండుగకు ముందే నిర్వహించాలని ఆలోచనలో ఉన్నామంటున్నారు. దీనికి తోడు పగటి పూట బోట్ షికార్, బీచ్ సాండ్ వెహికల్స్, స్కై డ్రైవింగ్, బెలూన్ డైవింగ్ ఇలా పలు అడ్వెంచర్ ఈవెంట్స్ నిర్వహించేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. తెలుగువారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి 3 రోజులు కూడా యానాం బీచ్లోనే భారీ ఎత్తులో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ తెలిపింది. దీనికోసం ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు దిశగా కృషిచేస్తున్నామన్నారు. భారీ భోగి మంటల నుంచి రంగవల్లుల అలంకరణ తదితర సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింభించేలా పండుగ నిర్వహిస్తామని, ఈ ఏడాది బీచ్ ఫెస్టివల్ తరలి

వచ్చేందుకు వసతి, సదుపాయాల కల్పనకు ముందస్తుగానే ఆంధ్రాగోవా బీచ్ ఫెస్టివల్ అనే వెబ్ సైట్ ద్వారా స్లాట్లు తెరుస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నుంచి ఎస్.యానాం బీచ్కు చేరుకోవాలంటే 34 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అమలాపురం నుంచి బీచ్ వరకు పక్కా రోడ్లు సదుపాయాలున్నాయి. బస్సు సదుపాయం కూడా ఉంది. ఇక రాజమండ్రి నుంచి వచ్చేవారు రాజమండ్రి రైల్వే స్టేషన్ నుంచి అమలాపురం వచ్చి అమలాపురం నుంచి ఎస్.యానాం చేరుకోవచ్చు. కాకినాడ నుంచి అమలాపురం వచ్చి అక్కడి నుంచి ఎస్.యానాం బీచ్కు సునాయాసంగా చేరుకోవచ్చు.

# ఆస్ట్రేలియాపై ఎంపిక కాకున్నా 2027 వన్డే వరల్డ్ కప్‌లో అతడు ఉండాల్సిందే: రవిశాస్త్రి



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న వన్డే సిరీస్ కు టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాకు చోటు దక్కని సంగతి తెలిసిందే. మూడు వన్డేల సిరీస్ లో భాగంగా అక్టోబర్ 4న అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ప్రకటించింది. 15 మందితో కూడిన స్క్వాడ్ లో జడేజాను తప్పించడం ఆశ్చర్యానికి గురి చేసింది. మొదట జడేజాకు రెస్ట్ అనుకున్నప్పటికీ ఆ తర్వాత ఈ సీనియర్ ఆల్ రౌండర్ ని తప్పించామని అగార్కర్ చెప్పాడు. దీంతో జడేజా వన్డే ఫార్మాట్ ఆడడంపై అనుమానాలు నెలకొన్నాయి. 2027 వన్డే వరల్డ్ కప్ లోనూ జడేజా ఆడతాడా లేదా అనే డౌట్స్ కూడా ఉన్నాయి. 2027 వన్డే వరల్డ్ కప్ సమయానికి ఆల్ రౌండర్ జడేజా ఖచ్చితంగా భారత జట్టులో ఉండాలని టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి తెలిపాడు. జడేజా జట్టులో ఎందుకు ఉండాలో కూడా వివరణ ఇచ్చాడు. రవిశాస్త్రి మాట్లాడుతూ.. "అందరూ 2027 వన్డే వరల్డ్ కప్ గురించి మాట్లాడుకుంటున్నారు. అతని వన్డే కెరీర్ ముగిసిందని ఎవరూ అనుకోవద్దు. 2027 వన్డే వరల్డ్ కప్ ప్రణాళికల్లో అతడు ఉంటాడు. అందులో ఎలాంటి సందేహం లేదు. జడేజా ఫీల్డింగ్ చూస్తుంటే అతను 7-8 సంవత్సరాలు చిన్నగా ఉన్నాడేమో అనిపిస్తుంది. గ్రౌండ్ లో అతను బంతిని ఛేజ్ చేస్తూ ఆపడం చాలా గొప్పగా ఉంటుంది. ప్రస్తుతం భారత జట్టులో అక్షర్ పటేల్ ఉన్నాడు.

ఆస్ట్రేలియా లాంటి పర్యటనలో జడేజాకు ఎందుకు ఛాన్స్ ఇవ్వలేదో నేను అర్థం చేసుకోగలను. ఆస్ట్రేలియాపై కేవలం మూడు వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. ఒక స్పిన్నర్ సరిపోతాడు. కానీ 2027 వన్డే వరల్డ్ కప్ సౌతాఫ్రికాలో జరుగుతుంది. అక్కడ వేరు వేరు వేదికలపై వేరు వేరు జట్లతో ఆడాల్సి ఉంటుంది. నాకు తెలిసి ఇద్దరు స్పిన్నర్లు జడేజా, అక్షర్ ఆడతారనుకుంటున్నా". అని శాస్త్రి తెలిపాడు. ఆస్ట్రేలియా గడ్డపైనా జడేజా లాంటి అనుభవజ్ఞుడి అవసరం ఎంతైనా ఉంది. జడేజాను కాదని సుందర్, అక్షర్ కు ఛాన్స్ దక్కింది. చూస్తుంటే జడేజాను సైలెంట్ గా పక్కకు తప్పించి యంగ్ ప్లేయర్స్ సుందర్, అక్షర్ లకు వరల్డ్ కప్ సమయానికి ఎక్కువ ఛాన్స్ లు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. నుభవజ్ఞుడైన జడేజా 204 మ్యాచ్‌ల్లో 231 వికెట్లు పడగొట్టాడు. 2,806 పరుగులు చేసి బ్యాట్ తోనూ సత్తా చాటాడు. 2024 టీ20 వరల్డ్ కప్ టీమిండియా గెలిచిన తర్వాత జడేజా అంతర్జాతీయ టీ20 క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం వన్డే, టెస్ట్ క్రికెట్ లో కొనసాగుతున్నాడు. వన్డేల్లో ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ రాణించాడు. స్పిన్ ఆల్ రౌండర్ గా వన్డే జట్టులో రెగ్యులర్ ప్లేయర్ అనుకుంటే సెలక్టర్లు జడేజాకు ఊహించని షాక్ ఇచ్చారు.

# అది అత్యంత చెత్త నిర్ణయం.. రాహుల్‌ను నాలుగో స్థానంలో ఆడించండి: టీమిండియా మాజీ బ్యాటర్


**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఘోరంగా ఓడిపోయిన తర్వాత తీవ్ర విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. ఎంతో అనుభవం కలిగిన టీమిండియా బ్యాటింగ్ లైనప్ ఆసీస్ బౌలర్లకు తలవంచింది. కనీసం పోరాడకుండానే చేతులెత్తేసింది. ఈ మ్యాచ్ ఓటమి సంగతి పక్కన పెడితే ఒక విషయంలో తీవ్ర చర్చ జరుగుతుంది. అదేంటో కాదు టీమిండియా వికెట్ కీపర్ రాహుల్ బ్యాటింగ్ ఆర్డర్. ఐదో స్థానంలో ఎంతో అద్భుతమైన రికార్డ్ ఉన్న రాహుల్ పెర్త్ వేదికగా ఆసీస్ తో జరిగిన తొలి వన్డేలో ఆరో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చాడు. ఎంతో అనుభవమున్న రాహుల్.. అక్షర్ పటేల్ కంటే వెనుక బ్యాటింగ్ కు రావడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. రాహుల్ ఆరో స్థానంలో బ్యాటింగ్ కు పంపడంపై టీమిండియా మాజీ బ్యాటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ ఫైరయ్యాడు. రాహుల్ ను నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు పంపాలని కోరాడు. శ్రీకాంత్ మాట్లాడుతూ.. " మొదట వన్డేకు ముందు నేను రాహుల్ ను నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు పంపాలని కోరాను. రాహుల్ ను నాలుగోస్ తాణంలో ఆడింది శ్రేయాస్ అయ్యర్ ను ఐదో స్థానంలో పంపించండి. జట్టు కూర్పు నాకు భయంకరంగా అనిపించింది. అక్షర్ పటేల్‌ను రాహుల్ కంటే ముందుగా ఎందుకు పంపుతారు?. 2019 ప్రపంచ కప్‌లో, రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. నాలుగు, ఐదు స్థానాల్లో అతనికి అద్భుతమైన రికార్డ్ ఉంది. రాహుల్ కంటే ముందు అక్షర్ పటేల్‌ను ప్రమోట్ చేయడం చాలా దారుణం". అని శ్రీకాంత్ అన్నాడు. వన్డేల్లో రాహుల్ కు ఐదో స్థానంలో సూపర్



రికార్డ్ ఉంది. 50 ఓవర్ల ఫార్మాట్ లో ఐదో స్థానంలో 50కి పైగా యావరేజ్ ఉంది. అయితే ఏడాది కాలంగా శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్ నుండి అతను ఒక స్థానం దిగజారి ఆరో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో ఆరో స్థానంలో కూడా రాహుల్ అదరగొడుతున్నాడు. ఒత్తిడి సమయంలో కీలక ఇన్నింగ్స్ ఆడుతూ జట్టుకు విజయాలను అందిస్తున్నాడు. ఇటీవలే సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై అజేయంగా 42 పరుగులు చేసి మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

# వన్డే క్రికెట్ చరిత్రలో తొలిసారి.. బంగ్లాదేశ్‌పై వెస్టిండీస్ నయా వరల్డ్ రికార్డ్

**హైదరాబాద్ పెన్ పవర్:** వన్డే క్రికెట్ లో వెస్టిండీస్ వరల్డ్ రికార్డ్ సృష్టించింది. ఫామ్ లో లేని వెస్టిండీస్ జట్టు వరల్డ్ రికార్డ్ అంటే ఆశ్చర్యపోవడం గ్యారంటీ. వెస్టిండీస్, బంగ్లాదేశ్ జట్ల మధ్య మంగళవారం (అక్టోబర్ 21) రెండో వన్డే ప్రారంభమైంది. ఢాకా వేదికగా షేర్ బంగ్లా నేషనల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో బంగ్లాదేశ్ మొదట బ్యాటింగ్ చేసింది. ఈ మ్యాచ్ లో ఆశ్చర్యకరంగా వెస్టిండీస్ స్పిన్నర్ తో వేయించింది. అయితే విశేషం ఏమిటంటే 50 ఓవర్లు వెస్టిండీస్ స్పిన్నర్ల చేత బౌలింగ్ వేయించడం షాకింగ్ గా మారింది. పిచ్ స్పిన్ కు అనుకూలించడంతో విండీస్ జట్టు ఏకంగా 50 ఓవర్లు స్పిన్ కే ఇవ్వడం విశేషం. వెస్టిండీస్ ప్లేయింగ్ 11లో ఒక్క స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్ కూడా లేకపోవకడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఆల్ రౌండర్లు రూథర్ ఫోర్డ్, గ్రేవీస్ మీడియం పేస్ వేయగలిగిన వీరికి ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ ఇవ్వలేదు. పిచ్ మీద చాలా పగుళ్లు ఉండడంతో కెప్టెన్ షాయ్ హోప్ ఐదుగురు స్పిన్నర్లను ఉపయోగించాడు. అకేల్ హొసిన్, రోస్టన్ చేజ్, అలిక్ అథనాజ్, గుడాకేష్ మోతీ, ఖారీ పియరీ తలో 10 ఓవర్లు వేసి తమ స్పెల్ పూర్తి చేశారు. పిచ్ స్పిన్నర్లకు అనుకూలించడంతో విండీస్ మొత్తం 50 ఓవర్లను స్పిన్నర్లకే అప్పగించింది. పార్ట్ టైం స్పిన్నర్ అలిక్ అథనాజ్ కూడా 10 ఓవర్ల స్పెల్ వేశాడు.



| Bowler | O | M | R | W | NB | WD | ECO |
|---|---|---|---|---|---|---|---|
| Akeal Hosein | 10 | 1 | 41 | 2 | 1 | 2 | 4.10 |
| Roston Chase | 10 | 2 | 44 | 0 | 0 | 0 | 4.40 |
| Khary Pierre | 10 | 0 | 43 | 0 | 0 | 0 | 4.30 |
| Motie | 10 | 0 | 65 | 3 | 0 | 0 | 6.50 |
| Alick Athanaze | 10 | 3 | 14 | 2 | 1 | 0 | 1.40 |



వన్డే క్రికెట్ చరిత్రలో అసోసియేట్ జట్టు కాకుండా పూర్తి సభ్యత్వ జట్టుగా 50 ఓవర్లు స్పిన్ బౌలింగ్ వేసిన తొలి జట్టుగా విండీస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పింది. అంతకముందు ఈ రికార్డ్ శ్రీలంక పేరిట ఉంది. వన్డేల్లో శ్రీలంక మూడు వేరు వేరు మ్యాచ్ ల్లో 44 ఓవర్ల పాటు బౌలింగ్ చేయడం ఇప్పటివరకు అత్యధికం. 1996లో వెస్టిండీస్ పై.. 1998లో న్యూజిలాండ్ పై.. 2004 లో ఆస్ట్రేలియాపై జరిగిన వన్డే మ్యాచ్ లో శ్రీలంక 44 ఓవర్ల పాటు స్పిన్ బౌలింగ్ వేసింది. తాజాగా బంగ్లాదేశ్ పై వెస్టిండీస్ ఈ రికార్డ్ బ్రేక్ చేసింది. ఈ మ్యాచ్ లో బంగ్లాదేశ్ కూడా తమ తొలి 7 ఓవర్లు స్పిన్నర్లు వేయడం గమనార్హం. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. పిచ్ స్పిన్ కు అనుకూలించడంతో విండీస్

స్పిన్నర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఆతిధ్య బంగ్లా జట్టును కట్టడి చేశారు. 45 పరుగులు చేసిన సౌమ్య సర్కార్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ 32 పరుగులు చేసి రాణించగా.. చివర్లో రిషద్ హుస్సేన్ 14 బంతుల్లోనే 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 39 పరుగులు చేసి చివర్లో జట్టును 200 స్కోర్ దాటించాడు. వెస్టిండీస్ బౌలర్లలో గుడాకేష్ మోతీ మూడు వికెట్లు పడగొట్టాడు. అకేల్ హొసిన్, అలిక్ అథనాజ్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. తొలి వన్డేలో బంగ్లాదేశ్ గెలిచి 1-0 ఆధిక్యంలో ఉంది.

## శివంగి వర్మ తాజా స్నాప్‌లలో ఉష్ణోగ్రతను పెంచారు



# అఖండ2.. బాలయ్య ఫ్యాన్స్ కు పూనకాలు ఖాయం!



సీనియర్ హీరో బాలకృష్ణ వరుస హిట్లతో ఫుల్ జోష్ మీదున్నారు. తన లక్కీ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో వస్తోన్న అఖండ2 సినిమాతో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నారు బాలయ్య. 2021లో రిలీజైన అఖండ సినిమాకు సీక్వెల్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం అందరూ ఎంతో ఉత్సాహంగా వెయిట్ చేస్తున్నారు. అఖండ సినిమాతో బాలయ్య మాస్ ఇమేజ్ కు కొత్త డైమెన్షన్ ను ఇచ్చిన బోయపాటి అఖండ2ను మరింత ఆధ్యాత్మిక, యాక్షన్ ఫ్రేమ్ లో తెరకెక్కిస్తున్నారు.

### అఖండ2 కోసం ఎదురుచూపులు

ఈ నేపథ్యంలో అఖండ2 గురించి ఇప్పటికే చాలా విషయాలు బయటికొచ్చి అవన్నీ ఫ్యాన్స్, సదరు మూవీ లవర్స్ ను ఎంతగానో ఎగ్జైట్ చేస్తుండగా ఈ సినిమా గురించి ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వినిపిస్తోంది. అఖండతో పోలిస్తే అఖండ2 లో బోయపాటి యాక్షన్ సీక్వెన్స్ ను మరింత భారీగా ప్లాన్ చేశారని మొదటి నుంచి చెప్తూనే వస్తున్నారు.

### 25 నిమిషాల యాక్షన్ సీక్వెన్స్

అందులో భాగంగానే అఖండ2లో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ 25 నిమిషాలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. అయితే అఖండ2లోని ఆ యాక్షన్ సీక్వెన్స్ ను చూసిన తర్వాత ప్ర ముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఆ యాక్షన్ ఎపిసోడ్ ను 20 నిమిషాల్లోపు ఉండేలా తగ్గించమని రిక్వెస్ట్ చేశారని సమాచారం. ఈ వార్తల్లో నిజమెంతన్నది పక్కన పెడితే ఒకవేళ నిజమైతే మాత్రం బాలయ్య ఫ్యాన్స్ కు పూనకాలు రావడం ఖాయమనే చెప్పాలి.

### నార్త్ మార్కెట్ ను టార్గెట్ చేసిన అఖండ2

మామూలుగానే బాలయ్య-బోయపాటి సినిమాల్లో ఎక్కువ యాక్షన్ ఉంటుంది. ఇప్పుడు అఖండ2లో బోయపాటి కావాలని నార్త్ ఆడియన్స్ కోసం ఆ యాక్షన్ సీక్వెన్స్ ను మరింత పెంచినట్టు చెప్తున్నారు కాబట్టి, ఇక ఇది ఏ రేంజ్ లో ఉంటుందో ఊహించుకోవడం కూడా కష్టమే. అఖండ2లో బాలయ్య యాక్షన్, పెర్ఫార్మెన్స్ నెక్స్ట్ లెవెల్ ఉండటం ఖాయమని అర్థమవుతుంది. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ గా నటిస్తుండగా, 14 రీల్స్ ప్లస్ బ్యానర్ లో రామ్ ఆచంట, గోపీ ఆచంట అఖండ2 ను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. డిసెంబర్ 5న అఖండ2 ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ సారి మేకర్స్ నార్త్ మార్కెట్ పై ఎక్కువ దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది.

## కావ్య థాపర్ టైమ్‌లెస్ ఎత్నిక్ స్టైల్‌తో ఆకట్టుకుంది



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com